వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే

ప్రభుత్వ ధ్యేయం


- త్వరలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా
- అవసరమైనప్పుడు సింగూరు జలాలను విడుదల చేస్తాం
- ఇళ్లు లేని ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇస్తాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

20



సంగెంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com



20
కామారెడ్డి
గురువారం 17 ఆగస్టు 2017

20

చేప పిల్లలు వదిలేందుకు..

రంగం సిద్ధం

ఆంధ్రజ్యోతి ప్రత్యేకం



గ్రామీణ స్థాయిలో ఉంటున్న కుల వృత్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కులవృత్తులను ప్రోత్సహించేందుకు చేపలు, గొర్రెల పెంపకం లాంటి పథకాలను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. ఉచితంగా చేపలను పంపిణీ చేసి చెరువుల్లో వదిలి మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చేపల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగానే కామారెడ్డి జిల్లాలో ఈ ఏడాది కూడా ఉచితంగా చేపలను పంపిణీ చేసి మత్స్యకారులను ప్రోత్సహించేందుకు జిల్లా మత్స్యశాఖ చర్యలు చేపట్టింది. ఈ సంవత్సరం 1.77 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వదిలేందుకు రంగం సిద్ధం చేశారు. ఇందు కోసం జిల్లాలో 186 చెరువులను ఎంపిక చేశారు.

- జిల్లాలో 186 చెరువుల ఎంపిక
- రెండు రకాల చేప పిల్లలను వదలనున్న అధికారులు
- పూర్తయిన చేప పిల్లల కొనుగోళ్లు
- జిల్లాలో 162 మత్స్య సహకార సంఘాలు
- 11,371 మంది మత్స్యకారులు



గాంధారి మండలంలో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం (ఫైల్)

ఖరీఫ్ పనుల్లో రైతులు..

కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్లు

- మరమ్మతులు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లే కాలుతున్నాయంటున్న రైతులు
- ఓవర్ లోడ్‌తోనే ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోతున్నాయంటున్న అధికారులు
- ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్‌కు రూ.3వేలకు పైగా ఖర్చు
- వరి నాట్లు వేసిన ట్రాన్స్‌ఫార్మర్లు కాలడంతో పంటలు ఎండు ముఖం
- మరోవైపు సమ్మెలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కార్మికులు
- కామారెడ్డిలో మాత్రం సమ్మె విరమించి విధుల్లో చేరిన కార్మికులు

రైతులు ఖరీఫ్ పనుల్లో నిమగ్నమయ్యారు. నాట్లు వేస్తుండడంతో.. నీటి సరఫరా నిరంతరాయంగా పొలాల్లో పారిస్తున్నారు. దీంతో తరచూ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్ని సార్లు మరమ్మతు చేయించినా ఉపయోగం లేకుండా పోతున్నాయన్నారు. రోజుల తరబడి మరమ్మతుల కోసం వేచి చూస్తుండడంతో.. పంటలు ఎండు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

8



కామారెడ్డి ఎస్పీఎం కేంద్రం వద్ద మరమ్మతుల కోసం వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లు

నేటి నుంచి తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమం

- 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు ప్రతీ ఒక్కరు టీకాలు వేయించుకోవాలి
- జిల్లాలో 2,36,892 మందికి వేయడమే లక్ష్యం
- డీఎంహెచ్‌వో డాక్టర్ మధుశ్రీ వెల్లడి
- బాన్సువాడలో మంత్రి, కామారెడ్డిలో విప్, పిట్లంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభం

20



కామారెడ్డిలో ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్యనారాయణ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

పండ్ల తోటలు, పాలీహౌస్‌లకు

భారీగా సబ్సిడీలు

● టి.శేఖర్, డీహెచ్ఎస్‌వో, కామారెడ్డి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందు కోసం భారీగా సబ్సిడీలు అందజేసి ఉద్యానవన, పట్టు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది. జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి (డీహెచ్ఎస్‌వో) టి.శేఖర్ తెలిపారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి: పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఎలాంటి రాయితీలు ఇస్తుంది?

డీహెచ్ఎస్‌వో: ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు హెక్టారుకు మామిడి పంటకు రూ.9840, జామకు రూ.17600, నిమ్మకు రూ.9601, దానిమ్మకు రూ. 16004, సీతాఫలంకు రూ.25,440, పెద్ద రేగు రూ.8400, పూలకు రూ.16000 సబ్సిడీ అందిస్తోంది.

ఆంధ్రజ్యోతి: ఆర్‌కేవీవై కింద ఎలాంటి కార్యక్రమాలు చేప డుతున్నారు?

డీహెచ్ఎస్‌వో: రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం (ఆర్‌కేవీవై) కింద హైబ్రిడ్ కూరగాయల విత్తనాలు సరఫరా చేసేందుకు హెక్టారుకు రూ.3 వేలు అందజేస్తున్నాం. గరిష్టంగా 2 హెక్టార్ల వరకు 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నాం. అలాగే ఉల్లి విత్తనాల సరఫరాలో హెక్టారుకు రూ.7500లు అందజేస్తుండగా గరిష్టంగా 0.80 హెక్టార్ల వరకు 75 శాతం రాయితీ కల్పిస్తున్నాం. ప్లాస్టిక్ బుట్టలు కూడా ఒక్కో యూనిట్‌కు రూ. 240 కాగా ఇందులో 25 శాతం సబ్సిడీపై రూ.60కే అందజే స్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాలీహౌస్‌లకు ఎలాంటి సబ్సిడీలున్నాయి?

డీహెచ్ఎస్‌వో: పాలీహౌస్‌లు ఎస్సీ, ఎస్టీలకు రూ.95 శాతం సబ్సిడీపై 2 గుంటల నుంచి ఎకరం వరకు ఇవ్వడం జరుగుతుంది. ఇతర రైతులకు 75 శాతం సబ్సిడీపై 2 గుంటల నుంచి 3 ఎకరాల వరకు ఇస్తున్నాం. అలాగే షెడ్ నెట్ హౌస్‌లకు ఎస్సీ, ఎస్టీలకు 95 శాతం రాయితీపై 2 గుంటల నుంచి ఎకరం వరకు, ఇతరులకు 50 శాతం రాయితీపై 2 గుంటల నుంచి 3 ఎకరాల వరకు ఇస్తున్నాం. ఇతర రైతులకు 50 శాతం సబ్సిడీపై హెక్టారుకు రూ.16 వేలు గరిష్టంగా 2 హెక్టార్ల వరకు ఇస్తాం.

ఆంధ్రజ్యోతి: బిందు, తుంపర్ల సేద్యంపై సబ్సిడీ ఎంత ఇస్తున్నారు?

డీహెచ్ఎస్‌వో: బిందు సేద్యంపై ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ ఇస్తుండగా సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం సబ్సిడీపై 5 హెక్టార్ల వరకు, ఇతర రైతులకు కూడా 80 శాతం సబ్సిడీపై ఇస్తున్నాం. కాగా తుంపర్ల సేద్యంపై అన్ని తరగతుల రైతులకు 75 శాతం సబ్సిడీపై ఒక యూనిట్ ఇవ్వనున్నాం.

ఆంధ్రజ్యోతి: జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఎంత మంది రైతులకు మైక్రో ఇరిగేషన్ ఇచ్చారు?

డీహెచ్ఎస్‌వో: జిల్లా ఏర్పడినప్పటీ నుంచి ఇప్పటి వరకు బిందు, తుంపర్ల సేద్యం చేసుకునేందుకు 967 మంది రైతులకు అవకాశం కల్పించాం. ఇంకా దరఖాస్తులు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: శాశ్వత పందిళ్లకు సబ్సిడీ ఎంత?

డీహెచ్ఎస్‌వో: పర్మినెంట్ పెండాల్స్ (శాశ్వత పందిళ్లు) వేసుకుని అందులో కూరగాయల సాగు చేసుకునేందుకు ఎకరానికి రూ.2.17 లక్షలు ఖర్చువుతుండగా 50 శాతం సబ్సిడీపై లక్ష వరకు అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఫాంపాండ్స్ గుంతలకు సబ్సిడీ ఇస్తున్నారా?

డీహెచ్ఎస్‌వో: ఫాంపాండ్స్ గుంతలు (నీటి నిల్వ గుంతలు) తవ్వుకునేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీ కల్పిస్తున్నాం ఇందులో 14, 15, 21, 27, 35 మీటర్ల లోతుతో తవ్వుకోవాల్సి ఉంటుంది. ఈ గుంతల్లో మంచి నాణ్య మైన కవర్‌ను పరిచి నీటి నిల్వను చేసుకునేందుకు గాను రూ.1.5 లక్షలు ఖర్చు అవుతుండగా 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఉద్యాన యాంత్రీకరణ కింద ఎలాంటి యంత్రాలు అందజేస్తున్నారు?

డీహెచ్ఎస్‌వో: ఉద్యాన యాంత్రీకరణ పథకం కింద రైతులకు మినీ ట్రాక్టర్లు అందజేస్తున్నాం. ట్రాక్టర్ ధర రూ.3.3 లక్షలు కాగా ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు రైతులకు లక్ష, పెద్ద రైతులకు రూ.75 వేల సబ్సిడీ అందజేస్తున్నాము. -కామారెడ్డి రూరల్

అభాసుపాలవుతున్న 'మిషన్ కాకతీయ'

● నీరుగారుస్తున్న అధికారులు, కాంట్రాక్టర్లు ● ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు ● కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

'ఆంధ్రజ్యోతి' ఫోకస్



గర్గుల్‌లో నాసిరకంగా నిర్మించిన తూము

కామారెడ్డి రూరల్ : కాకతీయులు నిర్మించిన చెరువుల్లో పూడిక నిండిపోయిందని, కట్టలు, తూములు శిథిలావస్థకు చేరాయని భావించిన ప్రభుత్వం వీటిని పునరుద్ధరించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన మిషన్ కాకతీయ పథకానికి తూట్లు పడుతున్నాయి. పథకం పక్క దారి పడుతోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మిషన్ కాకతీయ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంలో గ్రామాల్లోని చెరువులు, కుంటలకు మిషన్ కాకతీయ పథకంలో నిధులు మంజూరు చేసి వాటిని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. కాకతీయుల కాలంలో గ్రామాల్లో చెరువులు, కుంటలు నిర్మిత మయ్యాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకానికి మిషన్ కాకతీయ అని నామకరణం చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పథకంలో గత ఎన్నో సంవత్సరాల నుంచి చెరువుల్లో, కుంటల్లో కూరుకుపోయిన మట్టిని పూర్తిగా తీసి, ఆ మట్టిని రైతుల పొలాలకు తరలించాలని సంకల్పించారు. ఈ పథకంలోనే చెరువు కట్టలకు, తూములకు, అలుగులకు మరమ్మతులు నిర్వహించి చెరువును అన్ని విధాలుగా బలోపేతం చేయాలని సంకల్పించారు.

పక్కదారి పడుతున్న పథకం

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాల్సిన కొంత మంది అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే సొమ్ముకు ఆశపడి పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. కోట్లాది రూపాయలతో చేపడుతున్న చెరువుల పునరుద్ధరణ పనులు ఆదిలోనే అబాసుపాలవుతున్నాయనే ఆరోపణలున్నాయి. జిల్లాలో మొదటి, రెండవ విడతలో వందల చెరువులకు కోట్లాది రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. మొదటి విడతలో మిషన్ కాకతీయలో మంజూరైన నిధులతో ఇంకా పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాలేదు. రెండో విడతలో సైతం చెరువులు, కుంటలకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. కాని రెండో విడతలో మంజూరైన పనులు సైతం ఇంత వరకు పూర్తి కాలేదు. ఈ పనులు పూర్తి కాక ముందే ప్రభుత్వం తాజాగా మూడో సంవత్సరం ముచ్చటగా మూడో విడత నిధులు మంజూరు చేసింది. అంతేగాకుండా రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారుల మధ్య సమన్వయలోపంతో సైతం చెరువుల శిఖం భూములను గుర్తించకుండానే పనులను ముగిస్తున్నారు. దీంతో శిఖం భూములు కబ్జాకు గురవుతున్నాయి. కబ్జాకు గురైన భూములను గుర్తించి చెరువు చుట్టూ కందకాలు తవ్వించాలనే లక్ష్యాన్ని సైతం అధికారులు విస్మరిస్తున్నారు. కాని మిషన్ కాకతీయలో మంజూరైన చాలా చెరువులు, కుంటల్లో మట్టి లేదు. చెరువులోమట్టిని తవ్వామా అంటే తవ్వాము అన్న రీతిలో పనులు పూర్తి చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఒక పద్ధతి ప్రకారం చెరువులోని మట్టిని తొలగించడం లేదు. చెరువులో ఎక్కడబడితే అక్కడ మట్టిని తవ్వుతు గుంతలు గుంతలుగా మారుస్తున్నారు. స దరు కాంట్రాక్టర్లు ఇష్టారీతీన పనులు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున ఆమ్యామ్యాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక్కో చెరువుకు ప్రభుత్వం రూ.20 లక్షల నుంచి రూ. కోటి నిధుల వరకు మంజూరు చేసింది. కాని సదరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిషన్ కాకతీయ పనులు నాణ్యతగా జరగడం లేదు.

పథక లక్ష్యం...

మిషన్ కాకతీయలో చెరువులకు, కుంటలకు మరమ్మతులు నిర్వహిస్తే ఎన్నో ప్రయోజనాలు కలగాలని ప్రభుత్వం భావించింది. మిషన్ కాకతీయ నిధులతో చెరువు లోతు పెరిగితే భూగర్భ జలాలు పెరుగుతాయని ప్రభుత్వం సంకల్పించింది. భూగర్భ జలాల పెరుగు దళే కాకుండా చెరువు కింద భూములకు సాగు నీరు అందించాలని సంకల్పించింది. చెరువులో నీళ్లు నిలిస్తే స్థానిక గంగపుత్రలకు ఉపాది అవకాశాలు పెరుగుతాయని భావించారు. ఇదే కాకుండా కట్టను బలోపేతం చేసి కట్ట పైన ఈత వనాలు పెంచినట్లయితే గీత కార్మికులకు ఉపాది అవకాశాలు పెరగాలని సంకల్పించారు. గత ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన తూములు, అలుగులు శిథిల దశకు చేరడంతో వాటికి మరమ్మతులు నిర్వహించినట్లయితే చెరువులోని నీళ్లు వృథాగా పోకుండా కాపాడు కోవచ్చు. కట్టలు వెడల్పు చేసి బలోపేతం చేసినట్లయితే గతంలో కంటే నీళ్లు ఎక్కువగా నిలిచే అవకాశం ఉంటుందని పథకాన్ని రూపొందించారు.

నామమాత్రంగానే పనులు...

ప్రభుత్వం ఒక్కో మండలంలో మొదటి విడతలో 10 నుంచి 15, రెండవ విడతలో సుమారు 20 వరకు, మూడో విడతలో 5 నుంచి 10 చెరువులు, కుంటలకు నిధులు మంజూరు చేసింది. అయితే మొదటి విడతలోని పనులు కూడా ఇప్పటి వరకు కొన్ని చోట్ల పూర్తి కాలేదంటే కాంట్రాక్టర్లు, అధికారుల అలసత్వానికి నిదర్శనం. కొన్ని చోట్ల పూర్తయినప్పటికీ ఆ పనులు నాణ్యతగా జరగలేదు. మూడో విడతలో మంజూరైన చెరువుల కుంటలకు ఇప్పటికి కొన్ని గ్రా మాల్లో పనులే ప్రారంభం కాలేదు. అయితే పనులు ప్రారంభించాలని ఒత్తిడి చేస్తే హడావిడిగా పనులు పూర్తి చేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకునే అవకాశం ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతిష్ఠాత్మకమైన పథకాన్ని ప్రారంభిస్తే అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల కక్కుర్తి కారణంగా మిషన్ కాక తీయ పనులకు గండి పడుతోంది. పనులు ఎక్కడ నాణ్యతగా జరగకున్నా ఎంబీ రికార్డులు చేయడం నిలిపి వేయిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి పదే పదే హెచ్చరించిన ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నాయకులే కాంట్రాక్టర్లుగా...

కొందరు నాయకులే కాంట్రాక్టర్లుగా మారి పనులను పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అధికారులు సైతం సదరు కాంట్రాక్టర్లకు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తూ పనులు ఎలా చేసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కాంట్రాక్టర్లు వర్షాకాలం ప్రారంభమయ్యే ముందు పనులు మొదలు పెడుతూ చేశామా అంటే చేశాము అనే రితిగా పనులు నిర్వహిస్తున్నట్లు ప్రజలు మండిపడుతున్నారు. చెరువు కట్టకు బలోపేతం చేసే సమయంలో ఖచ్చితంగా రూలర్‌తో నీళ్లు చల్లుతూ తొక్కించాల్సి ఉండగా సదరు కాంట్రాక్టర్లు ఆ నిబంధనలను పట్టించుకోకుండానే చెరువు కట్టపై మొరాన్ని పోసి చేతులు దులుపుకుంటున్నారు. తూములకు, అలుగులకు నాణ్యమైన ఇసుకతో మరమ్మతులు నిర్వహించాల్సి ఉండగా నాసిరకం ఇసుకతోనే పనులు నిర్వహించారు. క్యూరింగ్ సైతం అంతంత మాత్రంగానే నిర్వహిస్తున్నారు. ఈ పనులు ఎంత వరకు మన్నికగా ఉంటాయని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు మిషన్ కాకతీయ కోసం మంజూరు చేసినా అధికారుల పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో పనులు నామ మాత్రంగా సాగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ కాకతీయ పనులు పకడ్బందిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భర్తకు భార్య ఎడమ వైపే ఎందుకు ఉండాలి

ఆధ్యాత్మికం

సాంప్రదాయం ప్రకారం భర్తకు భార్యలు ఎడమ వైపే ఉండాలి అంటారు. ఎందుకంటే పూజలు, వ్రతాలు తదితర అన్నింటిలోనూ భార్య భర్తకు ఎడమ వైపునే కూర్చోవాలని శాస్త్రం నిర్దేశిస్తుంది. అర్ధనారీశ్వరుడు అయిన శివునికి పార్వతి ఎడమ భాగం అయితే, లక్ష్మీనారాయణుల్లో విష్ణు వక్ష స్థలంలో ఎడమ వైపునే లక్ష్మి కొలువై ఉంటుంది. అందుకే మానవుల్లో సైతం భర్తకు భార్య ఎడమ వైపునే ఉండాలనేది ఆచారంగా మారిందని పండితులు చెబుతున్నారు. హృదయం ఎడమ వైపునే ఉన్నందున భర్తకు హృదయేశ్వరి అయిన భార్య ఎడమవైపునే ఉంటుందని కొందరు కవిత్వీకరిస్తారు. అయితే పూర్వం ఆత్మరక్షణార్థం పురుషులందరు ఆయుధాలు ధరించేవారు. కాబట్టి కుడి వైపున ఉండే ఆయుధాలు తగలకుండా పురుషుడికి ఎడమ వైపునే కూర్చోవడం స్త్రీలకు అలవాటుగా మారిందని ఆధునీకులు అంటారు. -కామారెడ్డి రూరల్

వీఆర్ఏలను వ్యవసాయ శాఖలో విలీనం చేయొద్దు

● లింగాపూర్ రాజు, వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు, కామారెడ్డి



రెవెన్యూ వ్యవస్థలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వీఆర్ఏలను ప్రభుత్వం వ్యవసాయ శాఖలో విలీనం చేయాలని చూస్తుంది. వ్య వసాయ శాఖలో విలీనం చేయడం వల్ల ప్రజలతో పాటు త మకు ఇబ్బందులు ఏర్పడే అవకాశముంది. దీనిని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. వీఆర్ఏలందరికి గ్రామాల్లో వారి స్వంత స్థలాల్లోనే డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించివ్వాలి. ఐదేళ్లు నిండి అర్హత గల వీఆర్ఏలకు అటెండర్లుగా, జీపు డ్రైవర్లు, వాచ్‌మెన్లుగా పదోన్నతులు కల్పించాలి. -కామారెడ్డి రూరల్

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం ఎప్పుడో?

● ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లైనా ముందుకు సాగని పథకం
● గుడిసెల్లోనే మగ్గుతున్న పేదలు



గ్రామాల్లో పేదలు నివసిస్తున్న ఇళ్లు

మద్నూర్ : మారుమూల గ్రామాల్లో పేదలకు ఇళ్లు లేక రేకుల షెడ్లు, పెంకుటిళ్లలో నివసిస్తూ జీవితం గడుపుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి కొత్త ఇళ్లు వస్తాయని ఆశలు పెరిగాయి తప్ప అవి జిల్లాకు మారుమూల మండలంలో మంజూరు కాకపోవడంపై నిరాశ చెందుతున్నారు. జిల్లాకు మహారాష్ట్ర సరిహద్దులో ఉన్న మద్నూర్ మండలంలోని పేదల గ్రామాల్లో నేటికీ గుడిసెల్లో పెంకుటిళ్లపై ప్లాస్టిక్ కప్పుకుని అవే పాత ఇళ్లల్లోనే నివసిస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొత్తలో పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని, సీఎం కేసీఆర్ ప్రకటించడంతో ప్రజలు ఎంతో సంబరపడ్డారు. ప్రభుత్వం వచ్చి మూడేళ్లైనా గ్రామాల్లో మాత్రం బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కానరావడం లేదు.అవి పట్టణాలకే పరిమితమయ్యాయని పేదలు వాపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేక ఒక్క ఇంట్లో నాలుగు, అయిదు కుటుంబాలు సంసారం చేసుకోవలసిన పరిస్థితి ఉంది. మండలంలో బెడ్‌రూం బదులు ప్రభుత్వం పేదలకు కేటాయించిన ఇంటి స్థలాలు ఇచ్చిన ఇళ్లు కట్టుకుంటామని, గ్రామస్థులు కోరుతున్నారు. మండలంలో మధన్‌హిప్పర్గా, మల్లాపూర్, డోంగ్లి, గ్రామాల్లో గత ప్రభుత్వాల పేదల ఇళ్లకు కేటాయించిన స్థలాలు ఇవ్వాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి


రోడ్డుపై నర్సింలు మృతదేహం

బీర్కూర్ : నసురుల్లాబాద్ మండలం కంశెట్‌పల్లి గ్రామానికి చెందిన మన్నె నర్సింలు (70) అనే వృద్ధుడు బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మన్నె నర్సింలు రాములగుట్ట వైపు ఉన్న తన పొలానికి వెళ్లాడు. పొలాల మధ్యలో నుంచి ఇటీవల రాములగుట్ట- కంశెట్‌పల్లి గ్రామాల మధ్య సీసీ రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డుపై నడుచుకుంటు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం అతడిని ఢీ కొట్టింది. దీంతో నర్సింలు అక్కడికక్కడే మృతి చెందాడు. చుట్టు ప్రక్కల పొలాల్లో రైతులు, రైతు కూలీలు పనిచేస్తున్న ఎవ్వరు కూడా చాలా సేపటి వరకు గమనించలేదు. అనంతరం దారిన పోయే వారు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతుడికి భార్య, ఇద్దరుకుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

తల్లిని హత్య చేసిన తనయుడి అరెస్టు


హత్య కేసు వివరాలను వెల్లడిస్తున్న సీఐ

కామారెడ్డి: తల్లిని హత్య చేసిన తనయున్ని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. దేవునిపల్లి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను సీఐ వెల్లడించారు. కామారెడ్డి మండలం దేవునిపల్లి గ్రామంలో రూ.200లు అడిగిన ఇవ్వనందుకు తల్లి వెంకటి లక్ష్మీని ఆమె కుమారుడు సత్యనారాయణ అతికిరాతకంగా హత్య చేసిన కేసులో అరెస్టు చేసినట్లు తెలిపారు. రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.సమావేశంలో దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠదామం కూల్చివేసిన కేసులో ముగ్గురి అరెస్ట్

భిక్కనూరు: మండలకేంద్రంలోని గురుకుల పాఠశాల సమీపంలో నిర్మిస్తున్న వైకుంఠామం కూల్చిన వేసిన కేసులో ముగ్గురి అరెస్ట్ చేసి ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ గత నెల 9న భిక్కనూరు మండలకేంద్రంలోని గురుకుల పాఠశాల సమీపంలో ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న వైకుంఠదామం గోడలను ధ్వంసం చేసిన చల్లా గోపాల్‌రెడ్డి, గీరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎక్స్‌కవేటర్ డ్రైవర్ బాలయ్యను అరెస్ట్ చేసి ఎక్స్‌కవేటర్‌ను సాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ మేరకు అరెస్ట్ చేసిన వారిని తరలించడం జరిగిందని సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం మద్దతు ధర రూ.1590

● జాయింట్ కలెక్టర్ సత్తయ్య


సివిల్ సప్లయి అధికారులతో మాట్లాడుతున్న జేసీ సత్తయ్య

కామారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం దిగుబడికి కనీస మద్దతు ధరను పెంచినట్లు జాయింట్ కలెక్టర్ సత్తయ్య తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో సివిల్ సప్లయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏగ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు ప్రస్తుతం ఉన్న ధర రూ.1510లు ఉండగా రూ.1590లకు పెంచినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని దళారుల పాలు కానివ్వకుండా రైతులు కొనుగోలు కేంద్రానికి తేవాలని అన్నారు. అక్టోబర్ 1 నుంచి జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ నిర్వహించిన రిపోర్టు ప్రకారం రెండు లక్షల టన్నుల ధాన్యం దిగుమతి వస్తుందని అంచన వేసినట్లు తెలిపారు. దీనిలో 1.50 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబందించి రైస్‌మిళ్లులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లయి మేనేజర్ ఇర్ఫాన్, డీఎస్‌వో రమేష్, డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్ రెడ్డి, డీసీవో గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. రమ



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ

కామారెడ్డిటౌన్: రాష్ట్రంలో కార్మిక సమస్యలను పరిష్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్. రమ ఆరోపించారు. బుధవారం సీఐటీయూ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడారు. షెడ్యూల్ పరిశ్రమల్లో అత్యధిక జీవోలు కాలపరిమతి దాటిపోయి 8ఏళ్లు దాటుతున్న కొత్త జీవోలు విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ నెపథ్యంలో కనీస వేతనం రూ.18వేలు, షెడ్యూల్ పరిశ్రమల్లో కొత్త జీవోలు విడుదల, కాంట్రాక్ట్ కార్మికుల పర్మింనెంట్, సమాన పనికి సమాన వేతనం, తదితర డిమాండ్లపై సెప్టెంబర్ 19న సమ్మె చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సిద్దిరాంలు తదితరులున్నారు.

‘విద్యార్థులను గోల్డ్ మెడల్‌తో సత్కరించడం అభినందనీయం’



టాపర్‌ను గోల్డ్‌మెడల్‌తో సత్కరిస్తున్న ఆర్డీవో దేవేందర్‌రెడ్డి


ఎల్లారెడ్డి టౌన్ : మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్‌తో సత్కరించడం అభినందనీయమని ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎల్లారెడ్డిలోని ఆదర్శపాఠశాలకు చెందిన విద్యార్థిని పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జనార్దన్ రెడ్డి గోల్డ్ బహుమతిని అందించి ఇతర విద్యార్థులకు సూర్తిగా నిలిచేలా చేయడం అభినందనీయమైన విషయమని ఆర్డీవో అన్నారు. విద్యార్థులపై వారి తల్లిదండ్రులు ఒత్తిడిని పెంచవద్దని అన్నారు. కేవలం చదువులోనే రాణించాలని కోరుకోవద్దని వారు ఏరంగంపై ఉత్సాహం, ఆసక్తి ప్రదర్శిస్తున్నారో అటువైపుగా వారు ముందుకుసాగేలా కృషిచేయాని అన్నారు. తన తల్లి చదవుకోలేకపోయిన ఆమెకు చదువు మీద ఉన్న ప్రేమతో తనని చదివిపించడంతో ఇప్పుడు నేను ఆర్డీవో స్థానంలో ఉన్నాని అన్నారు. ఇక విద్యార్థులు టీవీలలో వచ్చే రియాల్టీషోలు,సీరియల్స్ చూస్తూ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోవద్దని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సాయిబాబా, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

● రూ.4.50 లక్షల ఆస్తినష్టం

బీర్కూర్ : నసురుల్లాబాదు మండలం నాచుపల్లి గ్రామంలో బండపల్లి బాలయ్య అనే వ్యక్తికి చెందిన పెంకుటిల్లు బుధవారం మధ్యాహ్నం షాట్ సర్క్యూట్‌తో పూర్థిగా దగ్ధం అయ్యింది. కట్టుబట్టలు మినహా ఏమీ మిగలకుండా పూర్థిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో రూ.4.50 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానిక వీఆర్‌వో సాయిలు పంచనామా నిర్వహించి వివరాలు వెల్లడించారు. నాలుగున్నర తులాల బంగారం, రూ. 86 వేల నగదు అగ్ని ప్రమాదంలో కాలి బుడిద అయ్యాయని బాధితుడు తెలిపారు.మధ్యాహ్నం సమయంలో ఇంటి వద్ద ఎవ్వరూ లేరని అందరు పొలానికి వెళ్లారని స్థానికులు తెలిపారు. ఇదే సమయంలో ఇంట్లో విద్యుత్ షాట్‌సర్క్యూట్ సంభవించి అగ్ని ప్రమాదం జరిగిందని స్థానికులు వివరించారు. అగ్నిమాపక శకటానికి సమాచారం అందించారు. ఈమేరకు ఫైరింజన్ అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేసింది.

● ● ● ప్రాజెక్టుల సమాచారం ● ● ●




	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,055.00	90.31	9.287	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,300
వెండి	10 గ్రాములకు	రూ.	410

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

భిక్కనూరు: మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. బుధవారం భక్తులు వేకువజాము నుండే ఆలయానికి చేరుకోని స్వామివారిని దర్శించుకోని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. ఆలయంలో చపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మెదక్ జిల్లా కేంద్రానికి చెందిన బొందుగుల రమేష్‌ను ఆలయ సిబ్బంది, అర్చకులు, అఖిలపక్షం నాయకులు ఘనంగా సన్మానించారు.

గుంతలమయంగా బీటీ రోడ్డు.. అవస్థల్లో వాహనదారులు

మాచారెడ్డి: మండలంలోని పాల్వంచ మర్రి నుంచి ఎల్పుగోండ మీదుగా దోమకొండకు వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బీటీ రోడ్డుకు కంకర లేచిపోయి పెద్దపెద్ద గుంతలుగా మారింది. పనుల నిమిత్తం పాల్వంచ, ఎల్పుగొండ, దేవునిపల్లి, ఇసాయిపేట్ తదితర మండలాల నుంచి ప్రజలు దోమకొండకు ప్రతీరోజు ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలపై ప్రయాణిస్తుంటారు. అలాగే బీటీఎస్‌కు వెళ్లాలంటే మాచారెడ్డి నుంచి ఈ రోడ్డువెంట వెళ్తే దగ్గరవుతుండడంతో హైదరాబాద్‌కు వెళ్లే ఇసుకలారీలు సైతం ఈ రోడ్డు వెంటే ప్రయాణిస్తుంటాయి.దీంతో హెవీ లోడ్‌తో వెళ్తున్న లారీలు రోడ్డుపై నడుస్తుండడంతో రోడ్డంతా చెడిపోయింది. బీటీ రోడ్డు లేచిపోయి కంకర తేలి పెద్దపెద్ద గుంతులుగా మారింది. దీంతో చుట్టు పక్కలా గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. రోడ్డు బాగు చేయమని ఎన్ని సార్లు వేడుకున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు అవేధన వ్యక్తం చేస్తున్నారు. చేడిపోయిన రోడ్డుపై ప్రయాణించి ప్రమాదాల భారిన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయించేందుకు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

జర దేఖో!!





పాల్వంచ మర్రి నుంచి దోమకొండ రోడ్డుకు పడ్డ గుంతలు

ఇంటర్వ్యూ

పారిశుధ్య పనులకు ప్రత్యేక కూలీల ఏర్పాటు



రాజలింగం
పంచాయతీ కార్యదర్శి, మద్దికుంట

ఆంధ్రజ్యోతి: మద్దికుంట గ్రామంతో పాటు ఏఏ గ్రామాలకు విధులు నిర్వహిస్తున్నారు?

కార్యదర్శి: మద్దికుంట గ్రామంతో పాటు ఇసాయిపేట్, పోతారం, రత్నగిరిపల్లి గ్రామాలకు విధులు నిర్వహిస్తున్నాను.

ఆంధ్రజ్యోతి: వర్షాకాలం ప్రారంభం అయింది కదా గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నారా?

కార్యదర్శి: గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడానికి ప్రత్యేక కూలీలను నియమించాం.

ఆంధ్రజ్యోతి: మీ గ్రామాల్లో ఇంటి పన్ను ఎంత వసూలు చేశారు?

కార్యదర్శి: మద్దికుంటలో 76 శాతం, రత్నగిరిపల్లిలో 100 శాతం, ఇసాయిపేట్‌లో 65 శాతం, పోతారంలో 63 శాతం ఇంటి పన్ను వసూలు చేసాం.

ఆంధ్రజ్యోతి: మీ పరిధిలోని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల పనులు కొనసాగుతున్నాయా?

కార్యదర్శి: గ్రామాల్లో వ్యక్తి గత మరుగుదొడ్ల పనులు కొనసాగుతున్నాయి. మద్దికుంటకు 55 మంజూరు కాగా 54 పూర్తి చేశాం. అలాగే పోతారంకు 50 మంజూరు కాగా 50 పూర్తి, రత్నగిరిపల్లికి 63 మంజూరు కాగా 42 పూర్తి అయ్యాయి. ఇసాయిపేట్‌కు 55కు గాను 12 వాటికి పనులు కొనసాగుతున్నాయి.

\- మాచారెడ్డి

ప్రారంభానికి భవనాన్ని ముస్తాబు చేయాలి: ప్రభుత్వ విప్

కామారెడ్డి రూరల్ : కామారెడ్డిలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా భవనంతో పాటు పరిసరాలను పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ నెల 22న భవన ప్రారంభోత్సవానికి రాష్ట్ర రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తున్నారని తెలిపారు. ఏవైనా మిగిలిపోయిన పనులు ఉంటే వెంటనే వాటిని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ వెంకటేశం, మురళి, లక్ష్మీప్రసాద్, ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఆత్మకమిటీ చైర్మన్ బల్వంత్‌రావు, టీఆర్ఎస్ నాయకులు పిప్పిరి ఆంజనేయులు, లద్దూరి లక్ష్మీపతియాదవ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ముందు జేఏసీ మౌన ప్రదర్శన

కామారెడ్డిటౌన్: ఈనెల 11వ తేదీన జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కొదండరాం చేపట్టిన అమర వీరుల స్ఫూర్తియాత్రను అక్రమంగా అడ్డుకుని, జేఏసీ, విద్యార్థి సంఘాల నాయకులపై దాడులు చేసిన టీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా కామారెడ్డి జేఏసి, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహం ముందు మౌన ప్రదర్శన చేశారు. అనుమతి తీసుకుని మున్సిపల్ కార్యాలయం ముందు సభ ఏర్పాటు చేసుకుంటే శిబిరంపై, నాయకులపై దాడులు చేసి గాయాలు చేసిన వారిని ఇప్పటి వరకు పోలీసులు అరెస్టు చేయలేదని వారు అన్నారు. టీఆర్ఎస్ నాయకులకు పోలీసులు మద్దతు తెలుపుతూ ఇప్పడి వరకు అరెస్టు చేయకపోవడాన్ని తాము పూర్తిగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. ఇప్పడికైనా దాడి చేసిన వారిని అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసి నాయకులు జగనాథం, సిద్దిరాంలు, విద్యార్థి సంఘాల నాయకులు భానుప్రసాద్, రవీందర్, నరేష్, సందీప్, ప్రకాష్‌నాయక్, జబ్బర్‌నాయక్, రజనీకాంత్, బాలు, అరుణ్, భరత్ తదితరులున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి ఆత్మహత్య

మాచారెడ్డి: మండలంలోని సోమార్‌పేట్ గ్రామ పరిధిలోని నెమ్లిగుట్ట తండాలో ఒకరు ఆర్థిక ఇబ్బందులు తాలలేక ఆత్మహత్య చేసుకున్నారు. ఎస్సై నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ పరిదిలోని నెమ్లిగుట్ట తండాకు చెందిన గుగులోత్ లింగం (43) ఇంట్లో ఎవరు లేని సమయంలో దులానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గతంలో జీవనోపాధి కోసం గల్ఫ్ వెల్లి అప్పులు తీరకముందే ఇంటికి వచ్చాడు. అలాగే పంట పెట్టుబడుల కోసం అప్పుల పాలయ్యాడు. దీంతో మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. తమ్ముడు సాయంత్రం ఇంటికి వచ్చి చూసేసరికి దులానికి వేలాడుతుండడంతో ఆయన భార్య అంబికి సమాచారం అందించారు. మృతుడికి భార్యతో పాటు ముగ్గరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం సరంపల్లి గ్రామంలోని రేషన్ డీలర్ ఆంజనేయులుపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయి డీటీ నర్సింలు తెలిపారు. బుధవారం గ్రామంలోని రేషన్ దుకాణాన్ని విజిలెన్స్, సివిల్ సప్లయి అధికారుల బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా దుకాణంలోని రేషన్ బియ్యాన్ని తనిఖీ చేయగా 8.89 క్వింటాళ్ల బియ్యం హెచ్చుతగ్గులున్నాయని వారు తెలిపారు.ఈ మేరకు డీలర్ ఆంజనేయులుపై కేసు నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సీఐ బాల్‌రెడ్డి, స్థానిక వీఆర్వో బాలయ్యతో పాటు విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించేలా చూడాలి



మల్లన్నగుట్ట వద్ద మిషన్ భగీరథ ప్లాంటు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

● కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: అక్టోబర్ 2వ తేదీ వరకు బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించేలా చూడాలని మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు కృషి చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అదేశించారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్సులో మాట్లాడారు. మండలాల్లో వంద శాతం మరుగు దొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గాంధారి, జుక్కల్, పిట్లం, లింగంపేట మండలాల్లో ఐహెచ్ఎల్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అదేశించారు. 323 గ్రామ పంచాయతీలకు 10 ఓడీఎఫ్ గ్రామాలు ఉండగా అప్పటి నుంచి ఇప్పటి వరకు 112 గ్రామ పంచాయతీలు ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించబడ్డాయన్నారు. ప్రభుత్వం నుంచి వేతనం తీసుకునే ప్రతీ ఒక్క ఉద్యోగి ఎనిమిది రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హరితహారం కార్యక్రమంపై మాట్లాడుతూ మొక్కలను ఎండిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమంలో మండలాల వారిగా ఇచ్చిన లక్ష్యంపై సమిక్ష నిర్వహించారు. హరితహారం మూడవ విడతలో వంద శాతం పూర్తి చేసి సంరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలు షాధిముబారాక్, కల్యాణ లక్ష్మీ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జేసీ సత్తయ్య, డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా అధికారులుపాల్గొన్నారు.

డిసెంబర్ చివరికల్లా హ్యాబిటేషన్ గ్రామాలకు తాగునీరందాలి

సదాశివనగర్ రూరల్: డిసెంబర్ చివరికల్లా మిషన్ భగీరథ ప్లాంట్ల ద్వారా సూచించిన హ్యాబిటేషన్ గ్రామాలన్నింటికి తాగునీరందించే విధంగా పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని మల్లన్నగుట్ట వద్ద నిర్మాణం కొనసాగుతున్న మిషన్ భగీరథ వాటర్ ప్లాంటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదాశివనగర్ మండలంలోని 35 గ్రామాలకు గాంధారి మండలంలోని 86 గ్రామాలకు, కామారెడ్డి మండలంలోని 40 గ్రామాలకు, మాచారెడ్డి మండలంలోని 64 గ్రామాలకు, తాడ్వాయి మండలంలోని 48 గ్రామాలకు, భిక్కనూరు మండలంలోని 25 గ్రామాలకు, దోమకొండ మండలంలోని 21 గ్రామాలకు ఇక్కడి నుండే తాగునీరు సరఫరా చేయబోతున్నందున గడువులోగా పనులు పూర్తి చేయాలని ఏఈలకు సూచించారు. కలకాలం నిలిచిఉండే వాటర్ గ్రిడ్ పనుల నిర్మాణంలో నాణ్యత లోపించకుండా జాగ్రత్తగా పనుల నిర్మాణం జరగాలన్నారు. గ్రామాల్లో వాటర్ గ్రిడ్ పనులను ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రాకేష్, ఏఈలు కౌశిక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతంగా పూర్తి చేయాలి..

గాంధారి: మిషన్ భగీరథ పనులను జిల్లా కలెక్టర్ సత్యనారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు సమీపంలో మిషన్ భగీరథ నీటి ట్యాంకును కలెక్టర్ పరిశీలించి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ పనులపై ఆ శాఖ ఈఈని అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి గడువులోపు ప్రజలకు తాగునీరందించే లక్ష్యంగా పెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ పనులను తహసీల్దార్ ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ తహసీల్దార్‌ను సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్, మిషన్ భగీరథ ఈఈ, ఏఈ పాల్గొన్నారు.

ప్రారంభమైన ఐకేపీ ఉద్యోగుల సమ్మె

లింగంపేట : మండలంలోని ఐకేపీ ఉద్యోగులు అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు సమానపనికి సమానవేతం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏపీఎం శ్రీనివాస్‌కు సమ్మెనోటీసును అందజేశారు. గత 15సంవత్సరాలు మహిళాసంఘాలకు సేవలను అందిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నామని పెరిగిన ధరలకు అనుగుణంగా అకౌంటెంట్లు, ఆపరేటర్లకు రూ.18000, అటెండర్లకు రూ.10500 వేతనాలను పెంచాలని వారు కోరుతున్నారు. కార్యక్రమంలో అనిలా, నరేందర్, రవిలతో పాటు ఉద్యోగులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

అక్టోబర్ 2 లోగా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు కృషి



లక్ష్మీ ఎంపీడీవో, తాడ్వాయి

ఆంధ్రజ్యోతి: మండలంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు ఎప్పటివరకు పూర్తి చేస్తారు?

ఎంపీడీవో: అక్టోబర్ 2లోగా వందశాతం మరుగుదొడ్లు నిర్మించడానికి కృషి చేస్తాం.ఇందు కోసం ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి:మరుగుదొడ్ల నిర్మాణాలకు రూపొందిస్తున్న కార్యక్రమాలు ఏమిటి?

ఎంపీడీవో: వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలకు మండలంలో ఏడుగురు అధికారులతో టీమ్‌లుగా ఏర్పాటు చేశాం. టీంలో ఎంపీడీవో, తహసీల్దార్, ఈవోపీఆర్డీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఏపీఎం, ఏపీవో, ఈసీలు అధికారులుగా ఉంటారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో హరితహారం కార్యక్రమం ఎలా సాగుతుంది?

ఎంపీడీవో: హరితహారం కార్యక్రమం భాగానే సాగుతుంది.ఇప్పటివరకు 1.80లక్షల మొక్కలు నాటాం. మిగతా మొక్కలు నాటడానికి కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: హరితహారంలో నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేస్తారా?

ఎంపీడీవో: హరితహారంలో నాటిన మొక్కలకు అవసరమైన మొక్కలకు మాత్రమే ట్రీ గార్డులు ఏర్పాటు చేస్తాం.

ఆంధ్రజ్యోతి:తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. చర్యలు తీసుకుంటున్నారా?

ఎంపీడీవో: మండలంలోని గ్రామాల్లో తాగునీటి సరఫరా చేసే ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయిస్తున్నాం.

లెన్స్ స్టోరీ

ఎండుతున్న మొక్కలు



మండలంలోని ఎర్రాపహాడ్ గోదాం ఆవరణలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఇప్పుడే ఎండిపోతున్నాయి. నాటిన మొక్కలను సంరక్షించే వారు లేకపోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాటిన మొక్కలను సంరక్షించాలని కోరుతున్నారు.

- తాడ్వాయి

కరుణించిన వరుణుడు.. ఆనందంలో అన్నదాతలు

● ఏపుగా పెరుగుతున్న పంటలు

తాడ్వాయి: మండలంలో ఈ సంవత్సరం ఖరీఫ్‌లో విత్తుకున్న పంటలు ఏపుగా పెరుగుతున్నాయి. గత 20 రోజుల నుంచి సకాలంలో వర్షం లేకపోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఎక్కడ పంటలు ఎండిపోతాయోనని తీవ్రంగా కుమిలిపోయారు. గత వారం రోజుల క్రితం కురిసిన వర్షంతో రైతులు ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. మండలంలో ఈ సంవత్సరం ప్రధానంగా పత్తిపంట, సోయాబీన్, మినుము, పెసర, మొక్కజొన్న, కందిపంటలు విత్తుకున్నారు. ఒక్కో ఎకరానికి రూ.10వేల నుంచి రూ.20వేల వరకు పెట్టుబడులు పెట్టారు. వర్షాధారంగా పండే పంటలు అయినందున రైతులు పెట్టుబడులు పెట్టి వరుణుడి కరుణ కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఎక్కడ పంటలు ఎండిపోతాయోనని రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తాము అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడులు పెట్టామని వరుణుడు కరుణించడం లేదని తాము వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన పడ్డారు. ఒక్కసారిగా వర్షాలు కురవడంతో రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువిరిసింది.మళ్లీ పోలాల్లో రైతులు పనులు చేయడం సాగించారు. పత్తికి, మొక్కజొన్న పంటకు ఎరువులు వేసుకున్నారు. మండలంలో 14వేల ఎకరాల్లో పత్తిపంట, 8వేల ఎకరాల్లో సోయాబీన్ పంట, 7వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట, 3వేల ఎకరాల్లో మినుము, పెసర, 1500ల ఎకరాల్లో కంది పంటలు సాగుచేస్తున్నారు. గత సంవత్సరం ప్రభుత్వం పత్తి పంటను వేసుకోవద్దు, పత్తిపంటకు మద్దతు ధర ఉండదని తెలిపిన కొంత మంది రైతులు సాహసంతో పత్తిపంటను సాగు చేశారు.



నందివాడలో ఏపుగా పెరుగుతున్న పత్తి పంట

పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యం



షాదీముబారక్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

● ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

ఎల్లారెడ్డి టౌన్ : రాష్ట్రంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక తహసిల్ కార్యాలయంలో మండలంలోని ముగ్గురు లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ పునర్నిర్మాణమే లక్ష్యంగా అహర్నిషలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. ప్రతీఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేయడమే లక్ష్యమని అన్నారు.రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న పథకాలకు దేశంలోని అన్ని వర్గాలవారి నుండి ప్రశంసలు అందుతున్నాయని అన్నారు.పేదింటిలో పెళ్లీడుకొచ్చిన ఇంట్లో వివాహం జరిగితే ప్రభుత్వం తరుపున అర్హులైన వారికి 75 వేల రూపాయలను చెక్కు రూపంలో అందజేయడం ఈ ప్రభుత్వం యొక్క మనతని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్క గంగాదర్, వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, జడ్పీటీసీ సామెల్, సర్పంచ్ పప్పు వెంకటేశం, ఎంపీటీసీలు షకావత్ అలీ,రాజశేఖర్, ఇన్‌చార్జి తహసీల్దార్ వరలక్ష్మీ, గిర్దావార్ వెంకట్ రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు విద్యాసాగర్, నేతలు కృష్ణారెడ్డి, అనీల్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలోఎమ్మెల్యే పూజలు

పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో శ్రావణమాసం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అభిషేకాలు, గణపతి హోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించారు.

రుబెల్లా వ్యాధిని తరిమేద్దాం: పీహెచ్‌సీ వైద్యురాలు

ఎల్లారెడ్డి టౌన్ : ఆగస్టు 17 నుంచి రుబెల్లా వ్యాక్సినేషన్ చేసి రెబెల్లా(తట్టు) వ్యాధిని పూర్తిగా తరిమేద్దామని మత్తమాల పీహెచ్‌సీ వైద్యురాలు దివ్య తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గాంధీచౌక్ వరకు అవగాహన ర్యాలీని విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీజిల్స్ (తట్టు) ప్రాణాంతకమైన వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధి అంగవైకల్యాన్ని కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వెంకట్ నారాయణ, మధు,చారీ,సుధాకర్ పాల్గొన్నారు.

లింగంపేటలో ర్యాలీ..

లింగంపేట : మండలంలోని ముంబాజీపేట, మెంగారం, శెట్పల్లి గ్రామాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది, సర్పంచ్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు రుబెల్లా, తట్టు వ్యాక్సిన్‌లపై విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు. 15సంవత్సరాలలోపు పిల్లలందరికి టీకాలను వేయించి రెండు రోగాలు రాకుండా నివారించాలని వారు ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట: తట్టు, రబెల్లా టీకాలను ప్రతీ చిన్నారులకు వేయించాలని వైద్య సిబ్బంది కోరారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.తట్టు, రుబెల్లా నివారణ కోసం ప్రతీ చిన్నారులకు, పిల్లలకు టీకాలు వేయాలని తద్వారా ఈ వ్యాధి నిరోదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యులు కోరారు.కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ డా.తిరుమలేష్, సూపర్‌వైజర్‌వెంకట్‌నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.



ముంబాజీపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మిషన్ భగీరథ పథకం ద్వారా వాటర్ ట్యాంకుల మంజూరు

నాగిరెడ్డిపేట: మిషన్ భగీరథ పథకం ద్వారా మండలంలో రూ.9కోట్లతో వాటర్ ట్యాంకుల మంజూరు అయినట్లు జడ్పీటీసీ కాశీనారాయణ తెలిపారు. ఆయన బుధవారం నాడు మండలంలోని జప్తీ జానకంపల్లి, హట్యానాయక్ తండా,బోల్లారం గ్రామలలో మంజూరైన వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. జప్తీజానకంపల్లి గ్రామంలో రూ.12లక్షల వ్యయంతో వాటర్ ట్యాంక్, హట్యా నాయక్ తండాలో రూ.15లక్షలతోబొల్లారంలో రూ.15లక్షలతో వాటర్ ట్యాంకలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. మండలంలో మొత్తం రూ.9కోట్లతో 21 ట్యాంకులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి త్రాగునీరందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్య త్వరలో తీరనుందన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం పనులు నాణ్యతగా జరిగేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉశమ్మ, సర్పంచ్ సాయిలు, ఎంపీటీసీ సామిని, బోల్లారం ఎంపీటీసీ ప్రభూగౌడ్, తహసీల్దార్ మంత్రూనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాంరెడ్డి, ఏఈ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డు లబ్ధిదారుల వివరాలు సేకరించాలి

లింగంపేట : రేషన్ డీలర్లు తమపరిదిలోని రేషన్ లబ్ధిదారుల వివరాలను కులము, మతము, మొబైల్‌నెంబరు, ఆధార్‌నెంబర్‌లను సేకరించి కార్యాలయంలో అందజేయాలని తహసీల్దార్ మోతీసింగ్ తెలిపారు. డీలర్లు సమయానికి డీడీలు కట్టాలని, దుకాణాలు సమయపాలన పాటించాలని ఆయన సూచించారు. బతుకమ్మ పండుగకు మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్నందున 18సంవత్సరాలు నిండిన మహిళల ఆధార్ నెంబర్లు సేకరించాలని సూచించారు.

ఉపాధి కోసం చెరువులో చేప పిల్లలను వేసిన ముదిరాజ్‌లు

గాంధారి: మండలంలోని పోతంగల్ కలాన్ చెరువులో బుధవారం చేప పిల్లలను ముదిరాజ్ కులస్తులు చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రభుత్వం చెరువులలో గంగపుత్రులతో సమానంగా ముదిరాజ్‌లకు కూడా వాటా ఇస్తున్నందున చేప పిల్లలు చెరువులో వదులుతున్నట్లు ఆయన తెలిపారు. చేప పిల్లలు పెరిగిన తర్వాత ముదిరాజ్ కులస్తులకు ఉపాధి ఉంటుందన్నారు. మండలంలోని చెరువుల్లో చేప పిల్లలను ఇదే విధంగా వేస్తామని ఆయన తెలిపారు.

అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి: రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎం. జైపాల్‌రెడ్డి, వైస్ ప్రసిడెంట్‌గా శేర్ల రమేష్, కార్యదర్శిగా అనిల్‌కుమార్, జాయింట్ సెక్రెటరీగా ఎం.డీ బాబా, కోశాధికారిగా శ్రీనివాస్, నిజామాబాద్, కామారెడ్డి టీఏస్ఏఏ జాయింట్ సెక్రెటరీగా సాయిలును నియమించారు. బుధవారం కామారెడ్డి ఎస్ఆర్కే డిగ్రీ కళాశాలలో నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత నూతన జిల్లాల్లో విద్యార్థులు, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు కలిగేలా అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడానికి ఉండే అవకాశాలను, అవగాహనను క్రీడకారుల్లో కలిగించాలని పేర్కొన్నారు. క్రీడకారుల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావాలని, దానికి జిల్లా క్రీడకారులకు అనువైన ప్రదేశమని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన క్రీడకారులను గుర్తించి జిల్లాను రాష్ట్రంలోనే గొప్ప పేరు తీసుకొచ్చేలా కృషి చేస్తామన్నారు.

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!
వెంగళప్ప : అవును
టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.
వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.
టీచర్ : మరి!
వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియలం ▸ ....
2. ప్రయళం ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?

చుక్కలు కలపండి



10,000 ఆమ్లెట్ ఫెస్టివల్



ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్ దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.



ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వెయ్యండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం
జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR
కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

మార్కెట్‌యార్డులో మాయజాలం

●సూపర్‌వైజర్లదే చేతివాటం ●ఆందోళన చెందుతున్న రైతులు

ఖిల్లా: వ్యవయసాయ మార్కెట్‌యార్డ్‌లో కమీషన్ ఏజెంట్లు, సూపర్‌వైజర్ల హవా కొనసాగుతోంది. దీంతో నిజామాబాద్ మార్కెట్ యార్డుపై రైతులకు ఉన్న నమ్మకం రోజు రోజుకూ సన్నగిల్లుతోంది. వ్యాపారులను నమ్మలేని పరిస్థితి ఎదురవుతోంది. వ్యవసాయ మార్కెట్ సూపర్‌వైజర్లు, కమీషన్ ఏజెంట్లు సూచించిన ప్రకారం ధరలు నిర్ణయం జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో వ్యాపారులు నష్టాలపాలవుతున్నట్లు సమాచారం. సూపర్‌వైజర్లు సూచించిన వాటికి వారు చెప్పిన ధర ఇవ్వడం జరుగుతుంది. వారి మాటలను నమ్మి వ్యాపారులు కొనుగోలు చేసిన సరుకుకు నష్టం రావడంతోనే వ్యాపారులు నష్టాలపాలవుతున్నట్లు తెలిసింది. పైగా రైతుల సరుకు తరలించేందుకు కావాల్సిన అన్ని వసతులు ఆయనే కల్పించాల్సి వస్తోంది. కమీషన్ ఏజెంటుకు కమీషన్ సైతం ఆయనే ఇవ్వాల్సి ఉంటుంది. పైనా ధర రాకుంటే నష్టాలు తప్పవని తెలిసింది. మార్కెట్‌లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన సరుకును వ్యాపారులు ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులకు విక్రయిస్తారు. ఇక్కడ వీరు తీసుకున్న సరుకు నాణ్యతను బట్టి వారు ధరలు నిర్ణయిస్తారు. ఈ క్రమంలో మార్కెట్‌లో రైతుల వద్ద కొనుగోలు చేసిన సరుకు ధరకు హోల్‌సేల్ వ్యాపారుల ధరల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. దీంతో ఇక్కడి వ్యాపారులకు నష్టాలు వస్తున్నాయని సమాచారం. ఇలా జరుగడం వల్లనే వ్యాపారులు రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించలేని పరిస్థితి ఎదురవుతోంది. పైగా వారు ఫైనాన్సర్ల వద్ద తెచ్చిన డబ్బులకు వడ్డీలు పెరిగి నష్టాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి ఏడు వ్యాపారులు బిచాన ఎత్తేస్తున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయి. తెలంగాణాలోనే అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నిజామాబాద్‌లో ఉంది. దీనికి గత 60ఏళ్లుగా మంచి పేరుంది. ఇక్కడికి తరలించిన రైతుల సరుకు కొనుగోలు జరుగుతుందని రైతులు నమ్ముతారు. మద్దతు ధర రాకున్నా, కమీషన్ ఏజెంట్ల మోసాలు పెరిగినా ఈ మార్కెట్‌కే తమ సరుకులను తరలిస్తారు. నిజామాబాద్ జిల్లాతో పాటు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన రైతులు ఇక్కడికే వస్తారు. ప్రధానంగా నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ పసుపుకు పెట్టింది పేరు. మహారాష్ట్రలోని సాంగ్లీ పసుపు మార్కెట్ తర్వాత నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్‌కే పేరుంది. దీంతో ఆయా జిల్లాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో పసుపును సాగు చేస్తారు. అయితే ఇటీవల యార్డ్‌కు చెందిన వ్యాపారులు ఏట ఒకరు బిచాన ఎత్తుస్తుండడంతో రైతుల్లో ఆందోళన కలుగుతోంది. ప్రతి ఏడు మార్కెట్‌యార్డ్‌కు చెందిన వ్యాపారీ పరారు కావడంతో ఈ మార్కెట్‌పై రైతులు పెట్టుకున్న నమ్మకం పూర్తిగా పోతుంది. ఈ ఏడాది ఇద్దరు వ్యాపారులు బిచాన ఎత్తేసిన ఘటనలు జరిగాయి. గత ఐదు నెలల క్రిత్రం మార్కెట్‌కు చెందిన ఓ వ్యాపారీ సుమారు 70లక్షలతో రైతులకు టోకరా వేసిన సంఘటన మరువక ముందే తాజాగా మరో వ్యాపారీ బిచాన ఎత్తేశారు. ఆయన ఫైనాన్సర్లకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించలేని పరిస్థితుల్లో ఉండి పరారైనట్లు సమాచారం. ఫైనాన్సర్లతో పాటు పలువురు రైతులకు సైతం డబ్బులు చెల్లించాల్సి ఉన్నట్లు తెలిసింది.

పర్యవేక్షణ లేకే మోసాలు..

తెలంగాణలో పేరున్న వ్యవసాయ మార్కెట్‌లోని వ్యాపారులపై పర్యవేక్షణ లేకపోవడంతోనే మోసాలు జరుగుతున్నాయి. జిల్లా యంత్రాంగం స్థానికంగా ఉన్నప్పటికీ మార్కెట్‌లో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి ఏడు రైతులు వారి మోసాల బారిన పడుతూనే ఉన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారుల ఆగడాలకు అంతులేకుండా పోతుంది. మార్కెట్‌లో వారు ఆడిందే ఆటగా నడుస్తోంది. వీరి ఆగడాలకు అండగా కమీషన్ ఏజెంట్లు సైతం వంతపాడుతున్నారు. నగరానికి చెందిన పలువురువ్యాపారస్తులు వ్యవసాయ మార్కెట్‌లో అనుమతులు(లైసెన్సులు) తీసుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీరు నిబంధనలను పాటించకున్న వారికి మార్కెట్‌కమిటీ అధికారులు అనుమతులు ఇచ్చేస్తున్నారు. ఇక్కడ అనుమతులు పొందిన వారికి బయట కొందరు వ్యక్తులు రుణాలు(ఫైనాన్స్) ఇవ్వడం పరిపాటిగా మారుతోంది. మార్కెట్‌లో పసుపును కొనుగోలు చేసి కొంతకాలంలోనే అధిక లాభాలు సంపాదించవచ్చనే భావనలో ఉన్న కొందరు వీరికి సులభంగా రుణాలు ఇస్తున్నట్లు సమాచారం. దీంతో మార్కెట్‌లో వ్యాపారాలు చేసే కొందరు మోసాలు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు మార్కెట్‌లోని వ్యాపారులపై పర్యవేక్షణ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పరిశీలించి జాగ్రత్తలు తీసుకుంటాం..

మార్కెట్‌యార్డ్‌లో జరుగుతున్న మోసాలపై పరిశీలిస్తాం. అటువంటి మోసాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వ్యాపారులకు అనుమతులు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి కార్యాలయం నుంచి ఇస్తారు. వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి లోపాలను సరిదిద్దుతాం భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం


-రవీకుమార్, మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్

అయ్యో.. శ్రీరామ!

●ఎడారిని తలపిస్తున్న ఎస్సారెస్పీ
●ప్రాజెక్టులోకి రాని వరదనీరు



ఆంధ్రజ్యోతి : ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని అయిన ఎస్సారెస్పీ ఎడారిని తలపిస్తోంది. వర్షాకాలం మొదలై రెండున్నర నెలలు గడిచిపోయినా ఇప్పటికీ ఎస్సారెస్పీకి చుక్కనీరు రాలేదు. ప్రాజెక్టులో నీటి మట్టం పెరగలేదు. బాబ్లీ గేట్లు ఎత్తి నెలన్నర రోజులు దాటినా ఫలితం లేదు. మహారాష్ట్రలో వర్షాలు లేక గోదావరి ఎడారి లాగా తలపిస్తోంది. ఎస్సారెస్పీ పరిధిలోని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలం మొదలైన జూన్ నుంచి ఇప్పటి వరకు ఎస్సా రెస్పీలోకి వరదనీరు చేరలేదు. గోదావరి నది ఇప్పటికీ పారలేదు. మహారాష్ట్రలో వర్షాలు లేక గోదావరికి వరద రావడం లేదు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు. 90 టీఎంసీల సామర్థం కలిగి ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 1055 అడుగుల నీళ్ల ఉన్నాయి. ప్రాజెక్టులో 9.287 టీఎంసీల నీళ్ల ఉన్నాయి. గత సంవత్సరం భారీ వర్షాలు పడటం వల్ల ఇదే సమయానికి ప్రాజెక్టులో 1075.50 అడుగుల నీళ్ల ఉన్నాయి. ప్రాజెక్టులో గత ఆగస్టులో 40.952 టీఎంసీల నీళ్ల ఉన్నాయి. గత సంవత్సరం 40 టీఎంసీల నీటి సామర్థ్యం ఆగస్టు పదిలోపు దాటడంతో ఖరీఫ్‌లో వరి సాగుకు ఆయకట్టు పరిధిలో నీటిని విడుదల చేశారు. రైతులను ఆదుకునే ప్రయత్నం చేశారు. ఎగువ మానేరుతో పాటు దిగువ మానేరు ఆయకట్టుకు కూడా నీటిని విడుదల చేశారు. సుమారు 8 టీఎంసీల నీటిని లోయర్ మానేరు డ్యామ్‌కు విడుదల చేశారు. ఈ ఏడాది ఆగస్టు పదిహేను వచ్చినా నీటి సామర్థ్యం మాత్రం పెరగలేదు. ఇప్పటికీ ప్రాజెక్టులోకి నీళ్ల రాలేదు. గత సంవత్సరం ఖరీఫ్‌కు, రబీకి నీళ్ల విడిచినా ఈ సంవత్సరం మాత్రం తాగునీటికి కటకటగా మారనుంది. ఎస్సారెస్పీ పరిధిలో 9.2 లక్షలాయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. రైతులు నారుమళ్లు పోసి నీటి కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాలు లేక ప్రాజెక్టు నీళ్ల రాక వదిలేస్తున్నారు. కొంత మంది రైతులు మాత్రం బోర్లకింద సాగుచేశారు. ఎస్సారెస్పీ ఆయకట్టుతో పాటు ఎత్తిపోతల పథకం ద్వారా గుత్ప, అలీసాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తారు. ఈ యేడాది నాటికి కూడా అందించని పరిస్థితి ఉంది. మహారాష్ట్రలో వర్షాలు లేకపోవడం, అక్కడి మేజర్ ప్రాజెక్టులైన విష్ణుపురి, గైక్వాడ్‌లకు వరద రాకపోవడం కూడా గోదావరి బోసిపోయి కనిపిస్తోంది. ఈ యేడాది గోదావరి నుంచి చుక్కనీరు రాకపోవడంతో పరి వాహక ప్రాంతంలోని బోర్లు కూడా ఎత్తుతున్నాయి. జిల్లాలో గడిచిన రెండున్నర నెలల్లో అనుకున్న రీతిలో వర్షాలు పడలేదు. జూన్ నుంచి ఇప్పటి వరకు 595.2 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉండగా ప్రస్తుతం 383.1 మిల్లీ మీటర్ల వర్షం పడింది. జిల్లాలో ఏ చెరువుల్లోకి ఈ వర్షం వల్ల నీళ్ల రాలేదు. జిల్లాలో మొత్తం 2 7 వ ండ లాలు ఉండగా 24 మండలాల్లో సగ టు వర్షపాతం కన్నా తక్కువగా పడింది. మూడు మ ండలాల్లో మాత్రమే సగటు వర్షపాతం నమోదైంది. జి ల్లాలో వర్షాలు సకాలంలో రాకపోవడం వల్ల పంటలు వే సిన రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే పరిస్థితి ఎ స్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని జిల్లాలైన నిర్మల్, జగి త్యాల, కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల్లో ఉంది. ఎస్సారెస్పీ మీదనే ఆశలు పె ట్టుకున్న రైతాంగానికి వర్షాలు మాత్రం పడలేదు.జిల్లాలో గోదావరి పరివాహక ప్రాంతంలో వరినాట్లు వేసిన రైతులు ఆందోళనలో ఉన్నారు. ఎండలకు సోయా పంటలు దెబ్బతింటున్నాయి. మొక్కజొన్నకు మరోరెండు వర్షాలు పడితే రైతులు బయటపడే అవకాశం ఉంది. ఎస్సారెస్పీపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. గత సంవత్సరంలో ఉన్న నీళ్లను చూసి ఆశతో పంటలు వేసిన వారికి మాత్రం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎస్సారెస్పీ పరిధిలో ప్రతిసంవత్సరం వచ్చే వరదనీళ్లను చూసే పంటలు వేశామని రైతులు 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. ఈ సంవత్సరం కూడా ఆశతో వేస్తే వర్షాలు లేక సోయాపంటలు దెబ్బతిన్నాయని వారు తెలిపారు.



ఒక్కతడికైనా నీళ్లు ఇవ్వాలి...

కాకతీయ ఆయకట్టు పరిధిలో మా భూములు ఉన్నాయి. నీళ మీద ఆశతో పంటలు వేశాం. మొక్కజొన్న చివరిదశలో ఉంది. ఒక్కతడికైనా నీ ళ్ల ఇస్తే మా పంటలు పండుతాయి. ప్రభుత్వం, అధి కారులు పట్టించుకోవాలి. ఒకతడికి నీళ్లను ఎస్సారెస్పీ నుంచి నీళ్ల విడుదల చేయాలి.

-ముస్కులింగన్న, మెండోరా

పంటలు ఎండిపోతున్నాయ్..



ఖరీఫ్‌లో వేసిన పంటలు ఎండి పోతున్నాయి. వర్షాలు, ప్రాజెక్టుల మీద ఆశతో పంటలు వేశాం. ఎన్నిమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించాని నీళ్ల విడుదల మాత్రం చేయడం లేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి. రైతుల సమస్యలను పరిష్కరించాలి. ఒక తడికైనా నీళ్లను విడుదల చేయాలి.

-నాగంపల్లి కిషన్, వన్నెల్‌బీ

నిజామాబాద్ కలెక్టర్ యోగితారాణా బదిలీ

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

జిల్లా కలెక్టర్ డాక్టర్ యోగితారాణా బదిలీ అయ్యారు. ఆమెను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ ఉత్తర్వులను జారీ చేశారు. ఆమెను హైదరాబాద్ కలెక్టర్‌గా నియమించారు. ఆమె స్థానంలో కొత్తగా ఎవరిని నియమించలేదు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. రవీందర్‌రెడ్డికి పూర్తిస్థాయి ఇన్‌చార్జి బాధ్యతలను ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త కలెక్టర్‌ను నియమించే వరకు ఇన్‌చార్జి కలెక్టర్‌గా రవీందర్‌రెడ్డి కొనసాగుతారు. బదిలీ అయిన కలెక్టర్ నేడు రిలీవ్ కానున్నారు. శుక్రవారం రోజు ఆమె హైదరాబాద్ కలెక్టర్‌గా చార్జ్ తీసుకోనున్నారు. జిల్లా కలెక్టర్‌గా ఆగస్టు 14, 2015లో ఆమె విధుల్లో చేరారు. రెండేళ్ల పూర్తి చేశారు. రెండేళ్ల కాలంలో జిల్లాలో తనదైన రీతిలో అభివృద్ధి పనులను చేశారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో జిల్లాకు పథకాలు వచ్చే విధంగా చూశారు. ఈ-నామ్‌లో జాతీయ స్థాయి అవార్డును ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఉపాధి హామీలో జాతీయ స్థాయి అవార్డును కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ చేతుల మీదుగా అందుకున్నారు. హరితహారంలో గత సంవత్సరం రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు. జిల్లాకు మొదటి స్థానం తీసుకురావడంలో ముందున్నారు. ఈ సంవత్సరం ఆమెకు మానవత సదన్‌ను సక్రమంగా నిర్వహించినందుకు రాష్ట్రస్థాయి అవార్డును ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో చేరినప్పటి నుంచి రెండేళ్ల పదవీ కాలంలో ముక్కుసూటిగా వ్యవహరించారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ముందుకుపోయారు. జిల్లా విభజన సమయంలో పూర్తిస్థాయిలో పనిచేసి అన్ని ఏర్పాట్లను కామారెడ్డిలో చేశారు. వివిధ పథకాల అమల్లో కూడా ముందున్నారు. ఉమ్మడి జిల్లా పదవిలో సాధారణ ప్రసవాలను పెంచారు. పింఛన్లు సక్రమంగా అందేవిధంగా చూశారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పనులు వేగంగా జరిగే విధంగా సమీక్షిస్తూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పనులు చేయని ఉద్యోగులను సరెండర్ చేశారు. మరి కొంత మందిని సస్పెండ్ చేశారు. కొన్ని అంశాల్లో ముక్కుసూటిగా వ్యవహరించడంతో కొంతమంది ప్రజాప్రతినిధులతో ఆమెకు దూరం పెరిగింది. సంవత్సరం క్రితం వేసవిలో ఏర్ప డిన తాగునీటి ఎద్దడి సందర్భంగా వేసిన బోర్లు, ఇతర పనుల్లో బిల్లులు సక్రమంగా లేకపో వడం వల్ల కొన్నింటిని నిలిపివేశారు. థర్డ్‌పార్టీ ఎంక్వైరీ చేసిన తర్వాతనే వాటి చెల్లింపులు చేశారు. వేసవిలో వేసిన బిల్లులను సక్రమంగా ఎంబీ చేయకపోవడం వల్ల బిల్లుల చెల్లింపు చేయలేదు. ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు నోటి మాటతో చెప్పి నీళ్ల సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. అప్పటి తాగునీటి అధికారులు సక్రమంగా వ్యవహరించకపోవడం వల్ల కొంత దూరం ప్రజాప్రతినిధులు, కలెక్టర్ మధ్య పెరిగింది. వీటితో పాటు ప్రభుత్వ పథకాలకు ఇసుక మంజూరులో కూడా ముక్కుసూటిగా వ్యవహరించడం వల్ల ఇబ్బందులు తలెత్తాయి. ఈ విషయాలను సంవత్సరం క్రితమే ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ బాగా చేస్తున్నందున కొన్నిరోజులు వేచి చూడాలని తెలిపారు. మళ్లీ ఆరు నెలల క్రితం ప్రజాప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. బిల్లుల చెల్లింపుల్లో నిక్కచిగా వ్యవహరించడం వల్ల సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న అంతరాలను దృష్టిలో పెట్టుకొని కలెక్టరే కుటుంబ కారణాల పేరుతో హైదరాబాద్‌కు బదిలీ చేయాలని రెండు నెలల క్రితం సీఎం కేసీఆర్‌ను కలిసి విన్నవించినట్లు తెలిసింది. చివరకు బుధవారం రోజు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆ ఉత్తర్వు లకు అనుగుణంగా ఆమె నేడు జిల్లా కలెక్టర్ బాధ్యతల నుంచి రిలీవ్ కానున్నారు. జిల్లాలో పని చేయడం మర్చిపోలేనిదని కలెక్టర్ డాక్టర్ యోగితారాణా 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. జిల్లాలో సాధ్యమైనంత వరకు అభి వృద్ధిపై దృష్టిపెట్టానన్నారు. ప్రజలు ఇచ్చిన సహకారం మరువలేనిదన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంను తన జీవితకాలంలో గుర్తుపెట్టుకుంటానని తెలిపారు. ప్రజాప్రతినిధులు అందరూ సహకరించారని ఆమె తెలిపారు.

ఇన్‌చార్జి కలెక్టర్‌గా జేసీ రవీందర్‌రెడ్డి

జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఏ.రవీందర్‌రెడ్డి పూర్తిస్థాయి బాధ్యతలతో పనిచేయనున్నారు. కొత్త కలెక్టర్ వచ్చేంతవరకు ఆయన ఇన్‌చార్జి బాధ్యతలను నిర్వర్తించనున్నారు. జిల్లాలో సంయుక్త కలెక్టర్‌గా రెండేళ్లకు పైగా ఆయనకు పూర్తిస్థాయి అవగాహన ఉంది. ఉమ్మడి జిల్లాకు కూడా సంయుక్త కలెక్టర్‌గా పనిచేశారు. రొనాల్డ్‌రోస్ కలెక్టర్‌గా పనిచేసిన కాలంలో ఉన్న ఆయన ఇప్పటి వరకు కొనసాగుతున్నారు. రెవెన్యూ, ఇతర అంశాలపై పట్టు ఉన్న ఆయన కలెక్టర్‌గా కొంతకాలం కొనసాగే అవకాశం ఉంది. ఐఏఎస్‌ల సాధారణ బదిలీల జిల్లాకు కొత్త కలెక్టర్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.



మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘ కాలిక పెట్టుబడులు లాభిస్తాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయోచ్..



- 12 గంటల విద్యుత్ సరఫరా.. 15 రోజుల్లో కాలిన 70 ట్రాన్స్‌ఫార్మర్లు
- ఆందోళనలో అన్నదాతలు..

స్పెషల్ స్టోరీ

కామారెడ్డి: ప్రభుత్వం రైతుల ప్రయోజనం కోసం 12 గంటల విద్యుత్ సౌకర్యం రైతులకు కల్పిస్తున్నామంటున్నా ప్రభుత్వం ఆశయం మంచిదే అయినా రైతులకు మాత్రం 12 గంటల విద్యుత్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి నష్టపోతున్నామంటున్నారు. 24 గంటలు విద్యుత్ ఇస్తామంటే వద్దని 12 గంటలు ఇవ్వాలని చెప్పితే 12 గంటల పాటు విద్యుత్ ఇస్తున్నారని కాని ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం మల్లుపల్లి రైతులు 'ఆంధ్రజ్యోతి'తో వాపోయారు. ప్రభుత్వం 12 గంటల విద్యుత్ ఇస్తున్నప్పటి నుంచి ట్రా న్స్‌ఫార్మర్లు మరమ్మతు చేయించిన నెలలోపే మళ్లీ కాలిపోతున్నాయని మల్లుపేటకు చెందిన రైతులు బాలయ్య, శ్రీనివాస్‌లు వాపోయారు. 65కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై 10 విద్యుత్ మోటార్లు మాత్రమే నడుస్తున్నాయని అందులో 2 నడవడం లేదని కేవలం 8 విద్యుత్ మోటార్లు నడుస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ నెల రోజుల్లోనే రెండు సార్లు కాలిపోయిందని తెలిపారు. ఈ ఒక గ్రామ రైతుల పరిస్థితి అనుకుంటే పోర పాటే. ఈ నెల 1 నుంచి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కేంద్రంలో పని చేస్తున్న సిబ్బంది తమను పర్మినెంట్ చేయాలని విధులు బహిష్కరించి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. కామారెడ్డి సబ్‌స్టేషన్ వద్ద గల ఎస్ పీ ఎఫ్ కేంద్రంలో పని చేసే సిబ్బంది గత మూడు రోజుల నుంచి విధుల్లో చేరారు. దోమకొండ, ఎల్లారెడ్డి, కామారెడ్డిలోని మరో రెండు ఎస్‌పీఎం కేంద్రాల వద్ద పనిచేసే సిబ్బంది విధులు బహిష్క రించి సమ్మె నిర్వహిస్తున్నారు. దీంతో ఎల్లారెడ్డి, దోమకొండ ఎస్ పీఎం పరిధిలో కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్ల్ మరమ్మతు కోసం రైతులు కామారెడ్డికి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి ఎస్‌పీఎం కేంద్రానికి 15 రోజుల్లోనే 70 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రిపేర్‌కు వచ్చాయంటే రైతుల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కామారెడ్డి డివిజన్‌లో 6 ఎస్‌పీఎం కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో 15 రోజుల్లోనే 200 లకు పైగా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. 12గంటల విద్యుత్ సరఫరాతోనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్ ఎక్కువై కాలిపోతున్నాయని రైతులు తెలిపారు. అధికారులు మాత్రం ట్రాన్స్ ఫార్మర్‌పై అదనంగా విద్యుత్ మోటార్లు 15 నుంచి 20 వరకు నడిపించడంతోనే ట్రాన్స్‌పార్మర్‌పై లోడ్ పెరిగి కాలిపోతున్నాయంటూ విద్యుత్ అధి కారుల వాదన. రైతులు మాత్రం లోడ్ వేయడం లేదని కేవలం 8 నుంచి 10 వరకు విద్యుత్ మోటార్లు నడిపిస్తున్నామని రైతులంటున్నారు. ఒక్కోసారి ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రిపేర్ కేంద్రం వరకు తీసుకోచ్చి ఫీటింగ్ చేసుకునే వరకు 3వేల నుంచి 4వేల వరకు ఖర్చు వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం మాత్రం రైతులకు ఎలాంటి ఖర్చు ఉండదని ట్రాన్స్‌ఫోర్టు ఖర్చులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెబుతున్న ఆచరణలో మాత్రం నేరవేరడం లేదు.

మోటార్ల వినియోగం పెరగడం వల్లే

కామారెడ్డి డివిజన్‌లో 6 ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాలు(ఎస్‌పీఎం)కేంద్రాల్లో పనిచేసే కార్మికులు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్నారు. వానా కాలం ప్రారంభం కావడంతో బోర్లు, బావుల కింద రైతులు నాట్లు వేశారు. ఇందుకు తోడు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తుండడంతో మోటార్ల వినియోగం పెరిగింది. ఉన్న అన్ని మోటార్ల కింద నాట్లు రైతులు వేస్తు పనులు ప్రారంభించారు. ట్రాన్స్‌ఫార్మర్లకు విశ్రాంతి లేకపోవడం, సామర్థ్యం మేరకు విద్యుత్ రాక లోడ్ పెరిగి కాలిపోతున్నాయి. మరో వైపూ సమ్మె వల్ల మరమ్మతుల కేంద్రాల్లో మరమ్మతులు జరగడం లేదు. అధికారులు వివిధ ప్రాంతాల నుంచి ట్రాన్స్‌ఫార్మర్లను తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కాలిపోతున్న ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో పాతవి మరమ్మత్తు చేసినవి రైతులకు ఇచ్చి పంపుతున్నారు. దోమకొండ, ఎల్లారెడ్డిలో రిపేర్ సెంటర్‌లో కార్మికులు ఆందోళన చేస్తుండడంతో ఆ ప్రాంతాల్లోని రైతులు ట్రాన్స్‌ఫార్మర్లను రిపేర్ కోసం కామారెడ్డికి తీసుకు వస్తున్నారు. కొత్తవాటి కోసం డీడీలు కట్టిన రైతులకు ఏడాది కావస్తున్న కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఇవ్వడం లేదని రైతులు ఒక్కొక్కరు 6,600ల చొప్పున కొత్త ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీలు తీసి అధికారులకు అప్పగించారు. అధికారులు మాత్రం డీడీలు కట్టిన వారి వివరాలను ఉన్నతాధికారు లకు నివేదించాం. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు వచ్చిన వాటిని రైతులకు బిగిస్తున్నామని అధికారులు చెప్పి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా వి ద్యుత్ అధికారులు చొరవ చూపి డీడీలు కట్టిన రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కాలిన వారం రోజుల్లోనే మళ్లీ కాలింది..



గత 4 రోజుల క్రితం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో వెరే ట్రాన్స్‌ఫార్మర్ తీసుకపోయి బిగించాం. 5 గంటలు కూడా నడవకముందే కాలిపోయింది. ఓవర్ లోడ్‌తోని కాలిపోయిందని అధికారులు అంటున్నారు. రిపేర్ సెంటర్ నుంచి తీసుకెళ్లి బిగించిన తర్వాత రెండు గంటలు కూడా నడవకముందే ట్రాన్స్‌ఫార్మర్ కాలి పోయింది. మళ్లీ రిపేర్ కోసం కామారెడ్డి ఎస్‌పీఎం సెంటర్‌కు తీసుకవచ్చాం.- **బలరాం, రైతు రాజంపేట మండలం**

ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీలు కట్టి ఏడాది అవుతుంది..

కొత్త ట్రాన్స్‌పార్మర్ కోసం 20 మంది రైతులం ఒక్కోక్కరు 6,600ల చొప్పున డీడీలు కట్టి ఏడాది అవుతున్న కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్న ఇంకా కొత్త ట్రా న్స్ ఫార్మర్లు రాలేదని చెబుతున్నారు.

- సాయిలు, రైతు, పొందుర్తి

రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం..



కామారెడ్డి ఎస్‌పీఎం కేంద్రం పరిధిలో రిపేర్ కోసం వచ్చే రైతులు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకోని అందుబాటులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చి పంపుతున్నాం. గత మూడు రోజుల నుంచి ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రంలో పనిచేసే కార్మికులు విధుల్లోకి వచ్చారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం.

-ప్రసాద్ రెడ్డి, ఎస్‌పీఎం కేంద్రం ఏఈ, కామారెడ్డి

డుమ్మా వార్డెన్‌పై చర్యలేవీ?

- వసతిగృహానికి ఆమడదూరంలో వార్డెన్
- జిల్లాలోని ఉన్నతాధికారి అండతోరెచ్చిపోతున్న వార్డెన్
- పస్తులుంటున్న విద్యార్థులు

బాన్సువాడ : ప్రభుత్వం పేద,బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అభివృద్ధితో పాటు వారి సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి వసతిగృహాలను ఏర్పాటు చేస్తుంది. వసతిగృహాలకు వార్డెన్‌లను నియమించి విద్యార్థుల సంక్షేమంతో పాటు విద్యాబోదన చూసుకోవాలని బాధ్యతలను అప్పగించింది. విద్యార్థులకు సరిపడా భోజనంతో పాటు వారికి అవసరమయ్యే అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ వారి బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత వార్డెన్‌పై ఉంది. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తాడు ఓ వార్డెన్. విద్యార్థుల ఆకలి కేకలు ఆయన కంటికి కనిపిం చవు, వసతి గృహం వైపు అసలే కన్నెత్తి చూడడు. విద్యార్థులు ఎన్ని రోజులు పస్తులుంటున్న పట్టించుకున్న నాథుడే లేడు. ఈ వార్డెన్‌కు జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ శాఖలో ఓ అధికారి తన బంధువు అని చెప్పుకుంటూ అండగా నిలవడంతో ఆ వార్డెన్ రెచ్చిపోతున్నాడు. సాక్షాత్తు ఆ వసతిగృహా విద్యార్థులు వార్డెన్‌పై చర్యలు తీసు కోవాలంటూ గత రెండు సంవత్సరాలుగా ఆందోళనలు, ధర్నాలు చేసినా పట్టించుకనే నాథుడే కరువయ్యాడు. ఇది ఎక్కడో కాదు కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని ఎస్టీ జూనియర్ బాలుర వసతిగృహా వార్డెన్ దుస్థితి. ఈ వసతిగృహాంలో ప్రభుత్వ మెనూ అమలు కాదు. ఉదయం నుంచి మొదలు కానీ రాత్రి వరకు విద్యార్థుల బాగోగులను చూసుకోవాల్సిన వార్డెనే ఈ వసతిగృహానికి ఆమడ దూరంలో ఉంటాడు. విద్యార్థులకు ప్రతి రోజు పెట్టాల్సిన మెనూ ప్రకారం అల్పాహారం కానీ, భోజనం కానీ ఇక్కడ ఏది అమలు కాదు. ఎస్టీ వసతిగృహాంలో వార్డెన్‌కు సంభందించిన నలుగురు విద్యార్థులను ఏర్పాటు చేసుకుంటాడు. ఎవరైనా అధికారులు కానీ విద్యార్థిసంఘా నాయకులు కానీ తనిఖీ చేసిన సమయంలో అన్నీ బాగున్నాయని, వార్డెన్ ఇప్పుడే బయటకు వెళ్లాడని సమాధానం చెబుతూ అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారు. వసతి గృహాంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నీ ఇన్నీ కావు. ప్రతి రోజు విద్యార్థులకు వండాల్సిన భోజనం వండకపోవడంతో రోజుల తరబడి విద్యార్థులు పస్తులుంటున్నామని సాక్షాత్తు విద్యార్థులే పేర్కొనడం గమనార్హం. వారానికి ఒకటి లేదా రెండు రోజులు వార్డెన్ విద్యార్థులు లేని సమయంలో వచ్చి వెళ్తారని, తిరిగి విద్యార్థులున్న సమయంలో ఎక్కడా కనిపియ్యడని విద్యార్థులే పేర్కొం టున్నారు. వసతి గృహానికి వార్డెన్ రావడం లేదని, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని విద్యార్థులు ఆందోళనలు, ఆర్డీవో కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టిన ఏ అధికారి కూడా పట్టించుకోవడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వసతి గృహా వార్డెన్ వ్యవహార శైలి రోజరోజుకు మితిమీరిపోతుందని విద్యార్థులు వాపోతున్నారు. అంతేకాకుండా గత 15 రోజుల క్రితం బాన్సువాడ ఆర్డీవో, విద్యార్థి సంఘాలు వసతి గృహాన్ని తనిఖీ చేసిన సమయంలో విద్యా ర్థులు నేరుగా వార్డెన్‌ను తొలగించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు విన్నవించిన ఇప్పటివరకు ఆ వార్డెన్‌పై చర్యలు తీసుకున్న దా ఖలాలు లేవని విద్యార్థులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వసతిగృహా వార్డెన్‌పై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల స మస్యలను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులకు విద్యార్థులు వేడుకుంటున్నారు.

PAID PREVIEWS TODAY IN ENGLISH AT

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.00,12.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.05,2.10,5.40,7.30,10.00
పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,2.15,7.40,10.40
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 4.30, 11.10
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,2.15,4.45,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,5.20,11.00
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 11.00,3.00,10.30
సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 12.00,3.00,8.20,10.30
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.40,4.30,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,5.15,10.30
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 11.00,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.30,8.00,10.30



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ఏషియన్ షెహెన్‌షా - చింతల్ | శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | సుందర్ మ్యాక్స్ - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
ఏషియన్ రాధికా ఎ/సి - కాప్రా
ఏషియన్ శివగంగా - దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్: సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీరామా - బహదూర్‌పుర

A WARNER BROS. PICTURES RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



పద్మావతి సినీకాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Big Cinemas బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Big Cinemas లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA ఇంద్ర సినీమాస్ - బీదర్



దేవి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System
జెమిని ఎ/సి - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
దేవి - నిజామాబాద్
మయూరి - మంచిర్యాల

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన **4వ వారం**



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20
Big Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30
Big Cinemas బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM
Cinépolis మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00
Cinépolis సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM
TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40
మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10
ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15
INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30
INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30
ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

నిజామాబాద్ నగరంలో మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలు

పీఓపీతో తయారు చేసిన వినాయక ప్రతిమలు



వినాయక..ముస్తాబిక!

- మొదలైన గణపయ్య ప్రతిమల కొనుగోళ్లు
- వినాయక చవితి 10రోజుల ముందు నుంచే సందడి షురూ..
- ముస్తాబవుతున్న మండపాలు



విగ్రహానికి రంగులు వేస్తున్న కళాకారుడు

కామారెడ్డి, బోధన్‌టౌన్: వినాయకచవితికి గణపతి ప్రతిమలు ముస్తాబవుతున్నాయి. 10రోజుల ముందు నుంచే నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో వినాయక చవితి నవరాత్రుల సందడి మొదలైంది. గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేసేందుకు మండప నిర్వాహకులు సన్నాహాలు మొదలు పెట్టారు. ఓ వైపు మండపాల అలంకరణలు, మరో వైపు గణపయ్య ప్రతిమల కొనుగోళ్లతో మండపాల నిర్వాహకులు, యువకులు బిజీబిజీ అయ్యారు. వినాయక చవితి రోజు గణనాథుడి కొలువుదీరనున్న నేపథ్యంలో వాడవాడలా యువకులు మండపాల ఏర్పాటులో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం మార్కెట్‌లో గణపయ్య ప్రతిమ కోసం నిర్వాహకులు బుకింగ్ చేసుకోగా కొన్నిచోట్ల కేంద్రాలలో అమ్మకానికి ఉంచిన ప్రతిమను అప్పటికప్పుడే కొనుగోలు చేయడం, బుక్ చేసుకోవడం చేస్తున్నారు. ఈ నెల 25వ తేదిన వినాయక చవితి పర్వదినం రోజున గణనాథుడు మండపాలలో కొలువుదీరనున్నాడు. ప్రస్తుతం మార్కెట్‌లో 500రూపాయల మొదలుకుని 40వేల రూపాయల వరకు గణపతి ప్రతిమలు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో గణపయ్య ప్రతిమ కొనుగోళ్ల సందడి జోరుగా సాగుతుంది. హైదరాబాద్, ఆదిలాబాద్, మహరాష్ట్ర ప్రాంతాల నుండి సైతం మండలపాల నిర్వాహకులు గణపయ్య ప్రతిమలను తెచ్చుకుంటున్నారు. ఒక్క ఫీట్ నుంచి 30ఫీట్ వరకు వివిధ ఆకృతుల్లో గణపతులను తయారు చేస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని బైపాస్‌రెడ్డు, కంఠేశ్వర్, పూలాంగ్, మాధవనగర్, న్యాల్‌కల్‌రోడ్డు, వర్నిరోడ్డు తదితర చోట్ల గుడారాలను వేసుకుని గణపతి ప్రతిమలు తయారు చేస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారెస్‌లో తయారు చేసే గణపతులు భారీగా కొలువుదీరుతున్నాయి. వీటి ధర మట్టి గణపతులతో పోలీస్తే తక్కువగానే ఉంది. 10 నుంచి 12ఫీట్లగణపతి సైతం రూ. 15వేల లోపే ఉంది. పుణే, పర్భని నుంచి వచ్చిన కళాకారులు ఇక్కడ విగ్రహాలను తయారు చేస్తూ జోరుగా విక్రయిస్తున్నారు.

● మట్టితో తయారీ చేసిన వినాయక ప్రతిమలకు భలే గిరాకీ..

సహజసిద్ధమైన రంగులు వినియోగిస్తూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలకు ఆదరణ యేటేటా పెరుగుతోంది. పీఓపీతో తయారు చేసిన ప్రతిమలకు బదులుగా వాతావరణ అనుకూల మట్టి ప్రతిమల వైపు అధిక శాతం మొగ్గు చూపుతున్నారు. కోల్‌కతాకు చెందిన బెంగాళ్ కళాకారులు నిజామాబాద్‌లోని పూలాంగ్, బైపాస్‌రోడ్డులో మట్టి గణపతులను తయారు చేస్తున్నారు. మట్టి గణపతులను తయారు చేసేందుకు ఇప్పటికే బుక్కింగ్‌లు ముగిశాయి. ఇప్పుడు ఆర్డర్ ఇచ్చిన తయారు చేసే పరిస్థితిలేదని తయారీదారులు చెబు బుతున్నారు. మట్టి గణపతులు 4 ఫీట్ల నుంచి 20ఫీట్ల వరకు తయారు చేస్తున్నారు. రూ. 5వేల నుంచి 70వేల వరకు మట్టి గణపతులను అభిరుచుల మేరకు ఆర్డర్ ఇచ్చి మరీ తయారు చేయించుకుంటున్నారు.



ప్రతిమకు రంగులద్దుతున్న మహిళా కార్మికురాలు

అపోహాలొద్దు!

- తట్టు, రూబెల్లా వ్యాక్సిన్‌పై జోరుగా తప్పుడు ప్రచారాలు
- వ్యాక్సిన్ వద్దంటూ విద్యాశాఖ అధికారులకు లేఖలు
- నేటి నుంచే చిన్నారులకు తట్టు, రూబెల్లా నిర్మూలన వ్యాక్సిన్లు



బోధన్‌టౌన్: తట్టు, రూబెల్లా వ్యాధులు ప్రాణాంతకమైనవి. ఈ వ్యాధులను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు ప్రభుత్వం నివారణ టీకాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. తట్టు, రూబెల్లా మహమ్మరీని తరిమికొట్టేందుకు చేపడుతున్న కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కొందరు తప్పుడు ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గతంలో పది రూపాయల నాణేలు చెల్లవని తప్పుడు ప్రచారాలతో ప్రజలను ఇబ్బంది పెట్టిన పుకార్లు ఇప్పుడు ఆరోగ్యానికి సంబంధించిన టీకాలపై సైతం కొనసాగుతున్నాయి. జిల్లాల్లో కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వద్దని వారు చదువుకునే పాఠశాలలో చెప్పడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేరుగా జిల్లా విద్యాశాఖాధికారులకు రాతపూర్వకంగా నివేదికను సమర్పించారు. ఇలా తప్పుడు ప్రచారాలు, తల్లిదండ్రులులో తీవ్రస్థాయిలో అపోహలు అలుముకోవడంతో పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. వ్యాక్సిన్‌పై గత నెలరోజుల నుండి వైద్యఆరోగ్య సిబ్బందితో పాటు గ్రామాలలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశకార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఉపాధ్యాయులు జోరుగా ప్రచారాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నా తల్లిదండ్రుల్లో ఇంకా చైతన్యం కొరవడుతోంది. తట్టు, రూబెల్లా వ్యాధి నిర్మూలన టీకాలను వేయించడం ద్వారా పలు ప్రాణాంతకరమైన వ్యాధులు భవిష్యత్‌లో చిన్నారులకు వ్యాపించకుండా ఉంటాయి.

● తప్పుడు ప్రచారాలు ఏమిటంటే..

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకున్న చిన్నారులకు భవిష్యత్ కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయని తప్పుడు ప్రచారాలు కొనసాగుతున్నాయి. చిన్నారులకు ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల భవిష్యత్‌లో పెళ్లి అనంతరం ఇద్దరుపిల్లల కంటే ఎక్కువ సంతానం కలగదన్న తప్పుడు ప్రచారాన్ని జోరుగా చేస్తున్నారు. దీంతో కంగారు పడుతున్న చిన్నారుల తల్లిదండ్రులు భవిష్యత్ అసలు తమ పిల్లలకు సంతానం కలుగుతుందో లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలతో ఇటు తల్లిదండ్రులు కలవరపడుతుండగా మరో వైపు చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి తప్పుడు ప్రచారాలను రూపుమాపి పూర్తిస్థాయిలో అవగాహన పెంచాల్సిన బాధ్యత వైద్యఆరోగ్యశాఖపై ఉంది.

● ఏ వయస్సు వారికి టీకాలు వేస్తారంటే..

తట్టు, రూబెల్లా వ్యాధి భవిష్యత్‌లో పిల్లలకు రాకుండా ఉండేందుకు గాను 9నెలల నుండి 15సంవత్సరాల లోపు వారికి తట్టు, రూబెల్లా వ్యాధి నిర్మూలన టీకాలు వేస్తారు. ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధులను రెండింటిని నివారించడానికి ఒకే వ్యాక్సిన్‌ను ఇస్తారు. ఈ టీకాను అన్ని పాఠశాలల్లోని పిల్లలకు దీనిని వేయనున్నారు. తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ గ్రామీణ ప్రాంతాలల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలలో రూబెల్లా, తట్టు టీకాలు వేస్తారు. ఈ టీకాలను ఆగస్టు 17వ తేది నుండి వచ్చేనెల 25వ తేది వరకు వేయనున్నారు.


● ప్రయోజనాలు ఇవి..

తట్టు, రూబెల్లా ప్రాణాంతకమైన వ్యాధి. దీనికి విరుగుడు, నిర్మూలన టీకాతోనే సాధ్యం. తట్టు, రూబెల్లా వ్యాధి ప్రబలితే చిన్నారులకు నిమోనియా, విరోచనలు, మెదడువాపు వంటి ప్రాణాంతకరమైన వ్యాధులకు గురవుతారు. దీంతో పిల్లలకు ప్రాణపాయం ఏర్పడుతుంది. దగ్గడం, తుమ్మడం వల్ల ఒకరి నుండి మరొకరికి ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుంది.

● నేటి నుంచే టీకాల పంపిణీ..

తట్టు,రూబెల్లా వ్యాధి నిర్మూలన టీకాలను గురువారం నుండి చిన్నారులకు వేయనున్నారు. ప్రతి చిన్నారికి ఈ టీకాను వేసేలా వైద్యఆరోగ్యశాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. ఒక్కో టీకా ఖరీదు 25రూపాయలు ఉంటుంది. ఒక టీకా ఒకే చిన్నారికి పని చేస్తుంది. ఈ టీకాకు సంబంధించిన ఒకే సిరంజీ, ఒకే వ్యాక్సిన్ ఉంటుంది. ఈ టీకా వేయడం వల్ల చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

పెట్రో ధర పైపైకి!



- రోజువారీ బాదుడు
- రెండు నెలల్లోనే పెట్రోల్ రూ. 4.08 , డీజిల్ రూ. 3.13 పెరుగుదల
- భారం ఎక్కువ, ఉపశమనం తక్కువ
- ఆందోళన వ్యక్తం చేస్తున్న వాహనదారులు

ఆర్మూర్ : పెట్రోధర రోజురోజుకూ పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం రోజువారి ధరలు అమలులోకి తెచ్చిన తర్వాత ధరల్లో పెరుగుదలే కనిపిస్తోంది. ఒకనెలలో పెరిగిన రోజులే ఎక్కువగా ఉంటున్నాయి. నాలుగైదు రోజుల్లో మాత్రమే తగ్గుదల కనిపిస్తుండగా, 20 నుంచి 25 రోజుల్లో పెరుగుదల కనిపిస్తోంది. జూన్ 16 నుంచి రోజువారీగా ధరలు అమలులోకి వచ్చాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ లీటర్‌కు రూ. 4.08 , డీజిల్ రూ. 3.13 పెరిగింది. కేవలం రెండు నెలల్లోనే ఇంత పెరగడం పట్ల వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూన్ 15న పెట్రోల్ ధర రూ. 72.12 , డీజిల్ ధర రూ. 61.83 ఉంది. అదే రోజు రాత్రి పెట్రోల్ రూ. 70.55 , డీజిల్ రూ. 60.19కు తగ్గింది. మరుసటి రోజు 16 నుంచి రోజువారీ ధరలు అమలు కావడంతో ఆ రోజు పెట్రోల్ రూ. 70.30 , డీజిల్ రూ. 60కి తగ్గింది. ప్రారంభం రోజు తగ్గడంతో వాహనాదారులు ఎంతో ఊరట చెందారు. మరింత తగ్గుతుందని భావించారు. కానీ అనూహ్యంగా పెరగుతుండటంతో బెంబేలు పడుతున్నారు. కొన్ని రోజులు తగ్గినా జూలై ఒకటో తేదీ నుంచి పెరుగుదల కనిపిస్తోంది. జూలై ఒకటో తేదీన పెట్రోల్ రూ. 67. 98 , డీజిల్ రూ. 58.94 ఉండగా, అదే నెల 31వ తేదీన పెట్రోల్ రూ. 70.28, డీజిల్ రూ. 61.31కి పెరిగింది. ప్రతీరోజు కొన్ని పైసలు చొప్పున పెరిగింది. జూలై లో 24రోజులు ధరలు పెరగగా, మూడు రోజులు మాత్రమే తగ్గాయి. నాలుగు రోజులలో ధరలో మార్పులేదు. ఆగస్టులో ఒకటో తేదీన పెట్రోల్ రూ. 70.15 , డీజిల్ రూ. 61.19 ఉండగా, 16వ తేదీకి పెట్రోల్ రూ. 73.06 , డీజిల్ రూ. 63.13 కు పెరిగింది. 16 రోజుల్లోనే పెట్రోల్ రూ. మూడు, డీజిల్ రూ. రెండు వరకు పెరిగాయి. ఈ నెలలో ఒక్కరోజు కూడా ధరలు తగ్గకపోవడం గమనార్హం. ఒకటో తేదీన ధరలో మార్పులేదు. మిగతా 15 రోజుల్లో పెట్రో ధరలు పెరిగాయి. ధరలు ఎంతవరకు పెరుగుతాయోనని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజువారీ ధరలతో కనిపించని భారం పడుతోందని అంటున్నారు. రోజువారి ధరలలో పెరుగుదల, తగ్గుదల సమానంగా ఉండడం లేదని, పెరుగుదలే ఎక్కువగా ఉండడం వల్ల భారం పడుతోందని అంటున్నారు.

● బంకు యజమానులకూ ఇబ్బందే..

రోజువారీ ధరల వల్ల తమకు కూడా ఇబ్బందవుతోందని పెట్రోల్ బంకుల యజమానులు అంటున్నారు. గతంలో 15 రోజులకోసారి ధరలో మార్పుతో ఇబ్బందికాలేదని, రోజువారీ ధరలతో అకౌంటింగ్ సమస్యవస్తోందంటున్నారు. ఉదయం 6 గంటలకు ధరలో మార్పు ఉంటుందని చెబుతున్నారు.

SUPERHIT.. నేడే చూడండి



PRASADS 9.00,11.45,2.30,5.00,8.15,11.00

PVR CINEMAS INORBIT MALL 10.30,1.35,4.20,7.05,10.10

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.25,4.05,11.00

PVR CINEMAS CENTRAL MALL 10.55,2.00,4.25,7.15,10.25

PVR CINEMAS FROUM MALL 10.20,11.35,1.25,4.30,7.35,10.40

INOX GVK One Mall 10.05,1.10,4.10,7.15,10.20

INOX M.P. Mall - 9.50,12.50,4.20,7.20,10.20

BIG Cinemas AMEERPET - 10.30,4.30,7.40,10.30

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20,4.20,10.40

Cinépolis KUKATPALLY - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis CCPL - MALKAJGIRI - 10.30,1.30,4.30,7.30,10.30

Cinépolis ATTAPUR - 10.10,1.10,4.10,7.10,10.10

ASIAN SPR MULTIPLEX KUKATPALLY 10.25,4.20,7.40,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.25,1.20,1.40,4.15,7.15,10.15

ASIAN RADHIKA MOVIEPLEX 10.30,4.20,7.20,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,1.45,4.40,7.25,10.40

Cine Planet 10.35,1.15,4.30,7.20,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.40,1.30,7.30,10.20

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,6.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,4.15,7.15,10.15

ASIAN CINEMAS 10.40,1.40,4.35,4.45,7.30,10.25

GEETHA ASIAN 10.35,1.25,4.20,7.20,10.20

SVC CINEMAS కరీంనగర్ - 11.15,7.40,10.25

S2 CINEMAS 9.40,10.00,12.40,3.50,6.55,10.00

సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 6.00,9.00

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

భ్రమరాంబ ఎ/సి- కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 10.45,1.30,4.40,7.50,10.50

సినీటౌన్ - మియాపూర్ 11.15,2.15,6.15,9.15

గంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.15,9.00

షా 70 ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

కుమార్ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న - ఆబిడ్స్ 11.15,2.15,6.15,9.15

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

శ్రీసాయిపూజ - సూరారం 11.30,2.30,6.30,9.30

స్వప్న 35 ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

వెంకటసాయి - కీసర 12.00,3.00,7.00,10.00

లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్

జగదాంబ - ఘట్‌కేసర్

విమల్ - బాలానగర్

కృష్ణ సినిమా - నాగారం

శ్రీదేవి - చిలకలగూడ

శ్రీప్రేమ - తుక్కుగూడ

లక్ష్మీ కళామందిర్ - అల్వాల్

సెలక్ట్ - మచ్చబొల్లారం

కృష్ణ సినిమా - అలియాబాద్

జ్యోతి - ఐడిఏ బొల్లారం

ముకుంద్ - మేడ్చల్

రేపే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట్ 11.00,2.00

శివపార్వతి 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15

వెంకటాద్రి 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.30,9.30

షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 11.30 AM

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 1.50,4.30,7.10

స్వప్న ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30,9.30

గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శివగంగా మల్టీప్లెక్స్ ఎ/సి - గడ్డిఅన్నారం

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00


PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 1.00,3.30,8.15,10.45
PVR - మాదాపూర్ 11.35,2.20,7.35,10.20
PVR - బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR ఎ/సి - పంజాగుట్ట 4.55,7.40,10.20
PVR - కూకట్‌పల్లి 11.10,1.50,5.00,7.35,10.50
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్ 11.00,1.50,7.40
ఎ/సి - శామీర్‌పేట్ 1.50,7.40
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 11.40,2.15,7.50
Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,2.20,7.55,10.45
Cinépolis - అత్తాపూర్ 11.10,2.00,7.35
Cine Planet ఎ/సి - కొంపల్లి 10.50,4.00,7.40
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.40,2.20,7.40
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,2.15,9.15
ASIAN సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,4.50,7.50
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 10.50,4.50
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 4.40,10.40
ASIAN రాధిక ఎ/సి - కాప్రా 1.50,7.40
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్

జెమిని కాంప్లెక్స్ ఎ/సి - వరంగల్ | సాయికృష్ణ ఎ/సి - కరీంగనగర్ | దేవి 70 ఎంఎం ఎ/సి - నిజామాబాద్ | దుర్గా కళామందిర్ - జగిత్యాల
ఆదిత్యా 70 ఎంఎం ఎ/సి - ఖమ్మం | శ్రీనివాస - మహబూబ్‌నగర్ | కృష్ణప్రియ 70 ఎ/సి - కోదాడ | విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం



అంజలి - సికింద్రాబాద్
PVR ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
ఎ/సి - అమీర్‌పేట్
Cine Planet ఎ/సి - కొంపల్లి
అలంకార్ - సూర్యాపేట
లక్ష్మి ఎ/సి - శంకరంపేట్
తిరుమల ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస - ఆమన్‌గల్
విశ్వరూప - కొత్తగూడెం
రాజా డీలక్స్ - కరీంనగర్
ASIAN **శ్రీదేవి** - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** - నిజామాబాద్

త్వరలో:
వెంకటేశ్వర ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర - తిరుమలగిరి



సప్తగిరి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇన్‌సోమ్నియా- ఖైరతాబాద్ 7.00,10.00
షమా సినిమా - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
యాకుత్ మహల్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30


MUKTA A2 CINEMAS **రామకృష్ణ** 35 - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

వెంకటరమణ మెగాప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS 10.30,1.30,4.30,7.30,10.45
PVR 10.40,1.00,4.10,7.30,10.50
PVR 10.10,7.20,11.10
PVR 10.05,1.00,4.30,7.30,11.00
PVR 10.05,11.20,1.00,4.20,7.40,11.00
INOX 10.10,2.10,3.40,6.55,10.10
INOX 10.10,1.10,3.50,7.00,10.10
10.10,1.15,7.20,10.40
10.10,4.20,7.30

Cinépolis 10.10,2.05,4.35,7.25,11.00
Cinépolis 10.00,1.15,4.20,7.30,10.45
Cinépolis 9.45,3.30,5.10,7.40,9.50,10.50
TIVOLI 1.45,7.45,10.45
Cine Planet 1.40,10.35
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN 10.35,4.35,10.35
ఎ/సి - 2.30,9.20
ASIAN ఎ/సి - 4.20
ASIAN ఎ/సి - 1.40,7.40
ASIAN RADHIKA - కాప్రా 4.20PM
Cinetown ఎ/సి - 11.30,6.30
S2 సినిమాస్ - వరంగల్ 1.15,615
శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్
తిరుమల - నిజామాబాద్

రేపే బ్రహ్మాండమైన విడుదల



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళా** - మూసాపేట్
ASIAN **సినీస్క్వేర్** ఎ/సి - ఉప్పల్
Cine Planet **సినీప్లానెట్** ఎ/సి - కొంపల్లి
ASIAN **ఎంక్యూబ్** - అత్తాపూర్

వెంకట్రామా - వరంగల్ | పవన్ ఎ/సి - నిజామాబాద్ | లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
రాజా డీలక్స్ - కరీంనగర్ | సాయికృష్ణ - కోదాడ | భువనేశ్వరి - ఐజా
బృందావన్ - వనపర్తి | అలంకార్ - సూర్యాపేట | కిన్నెరసాని - ఖమ్మం
మహేశ్వరి - మహబూబ్‌నగర్ | శ్రీనివాస - ఆమన్‌గల్ | శ్రీనివాస - తాండూర్
కృష్ణ ఎ/సి - సత్తుపల్లి

Contact Nos. 9391013613 / 9849051354

రేపే బ్రహ్మాండమైన విడుదల



స్వప్న 35 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15

ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ మల్టీప్లెక్స్ - మూసాపేట్

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి

PRASADS PVR INOX Cinépolis Cinépolis Cinépolis Cine Planet ASIAN ASIAN ASIAN Cinetown MULTIPLEX ASIAN ASIAN GEETHA ASIAN

Contact - 9296509333

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR - అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA - కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

నేడు బైరాపూర్‌కు మంత్రి పోచారం రాక

బీర్కూర్: బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం పర్యటించనున్నారు. ఉదయం ఆరు గంటలకు గ్రామంలో నూతనంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళకు గృహా ప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తరలిరావాలని టీఆర్ఎస్ నాయకులు కోరారు.

ఇంటర్వ్యూ

ఇసుక అక్రమ రవాణాను నియంత్రిస్తున్నాం



కిష్టానాయక్, తహసీల్దార్, బీర్కూర్

ఆంధ్రజ్యోతి: బీర్కూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

తహసీల్దార్: ఇసుక అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పనులకు మాత్రమే ఇసుక అనుమతులు ఇస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలోని పలు గ్రామాల్లో మొరం తవ్వకాలు విచ్చల విడిగా సాగుతున్నాయి. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

తహసీల్దార్: మొరం అక్రమ తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎక్కడైనా మొరం త్రవ్వకాలు చేపడితే నా దృష్టికి తీసుకరావాలి.

ఆంధ్రజ్యోతి: రేషన్ బియ్యం , కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌కు తరులుతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?

తహసీల్దార్: అలాంటి ఆరోపణలు అవాస్తవం. వరుసగా రేషన్ షాపులను తనిఖీ చేస్తున్నాం. రేషన్ సరుకులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే చర్యలు తీసుకుంటాం.

ఆంధ్రజ్యోతి: డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు ఎక్కడెక్కడ చేపడుతున్నారు?

తహసీల్దార్: బైరాపూర్‌లో నిర్మాణాలు పూర్తయ్యాయి. బీర్కూర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించాం.

లెన్స్ స్టోరీ

రోడ్లు బాగు చేయించరూ..



మండల కేంద్రంలోని వివిధ కాలనీలో రోడ్లన్ని బురదమయమయ్యాయి. కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి దాపురించింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల కాలనీలోని రోడ్లన్ని చెరువులను తలపిస్తున్నాయి. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

\- బీర్కూర్

డబుల్ ధమాకా!

- బైరాపూర్‌లో పూర్తైన డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు
- నేడు మంత్రి పోచారం చేతుల మీదుగా గృహ ప్రవేశం



బైరాపూర్‌లో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు

బీర్కూర్: మండలంలోని బైరాపూర్ గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలు పక్కా ఇళ్ల కోసం ఎదురుచూశారు. ఏళ్లుగా ఎదురు చూసిన పేదల సొంతింటి కల ఎట్టకేలకు సాకరమైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం గృహాప్రవేశ కార్యక్రమం జరగనుంది. గురువారం 40 మంది లబ్ధిదారులు గృహ ప్రవేశాన్ని సాంప్రదాయ బద్ధంగా చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టించేందుకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం కేటాయించిన నిధులు సరిపోదనే ఉద్దేశ్యంతో ఇళ్లు నిర్మించేందుకు కాంట్రాక్టర్లు ఎవ్వరు ముందుకు రాలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా డబుల్‌బెడ్‌రూం నిర్మాణ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఈ దశలో బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామానికి 40 ఇళ్లు మంజూరయ్యాయి. పనులు చేపట్టేందుకు ముందుకు ఎవ్వరు రాకపోవడంతో మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ ఇళ్లు నిర్మించేందుకోసం ముందుకు వచ్చారు.. 2016 నవంబరు 11న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. అప్పటి నుంచి 40 ఇళ్ల నిర్మాణాలను సంవత్సరంలోపు పూర్తి చేయాలని నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. పనులు వేగవంతంగా కోనసాగేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ప్రస్తుతం బైరాపూర్ గ్రామం కొత్త శోభతో కళ కళలాడుతుంది. గ్రామంలో ఇళ్లులేని నిరుపేదలు సుమారు 60 మంది వరకు ఉన్నట్లు అధికారులు లెక్క తేల్చారు. రెండో విడతలో మరో 16 ఇళ్లను మంత్రి పోచారం మంజూరు చేశారు. ఈ మేరకు ఆ పనులు కూడా సాగుతున్నాయి. గురువారం గృహప్రవేశ కార్యక్రమాలు జరగనుండడంతో పేదల కళ్లలో వెలుగులు నిండాయి. గురువారం మంచి రోజు కావడంతో మంత్రి పోచారం 40ఇళ్లలో పాలను పొంగించి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోక సారి మంచి రోజు చూసుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ తో గానీ, కేటీఆర్‌తో గానీ , హరీష్‌రావుతో గానీ పెద్దఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెట్టుకునేందుకు మంత్రి నిర్ణయించినట్లు తెలిసింది.

బైరాపూర్‌లో రేణుకా ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం

బీర్కూర్: మండలంలోని బైరాపూర్ గ్రామంలో బుధవారం మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ ఎల్లమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో బైరాపూర్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌సుభాష్, ఉపసర్పంచ్ మోహన్, విండో అధ్యక్షుడు మొగులు గొండ, స్థానిక పెద్దలు నారాయణ, లస్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

బాన్సువాడ: పట్టణంలోని ఆర్యవైశ్యసంఘం నూతన కార్యవర్గాన్ని సంఘం పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాత బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా రుద్రంగి గంగాధర్, ట్రేజరర్‌గా తుప్తి నాగరాజు, యువజన సంఘం అద్యక్షునిగా నార్ల ఉదయ్‌కుమార్, రాజకీయ విభాగం అధ్యక్షుడిగా గుడుగుట్ల శ్రీనివాస్‌లతో పాటు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధితో పాటు ఆర్యవైశ్యల ఉన్నతికి కృషి చేసి అందరి సహకారంతో ముందుకు వెళ్తానని అధ్యక్షుడు పాత బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుల పెద్దలుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బూర్గుల్ పాఠశాల తనిఖీ



బూర్గుల్ పాఠశాలలో ప్రార్ధనకు హాజరైన ఎంఈవో

నిజాంసాగర్: మండలంలోని బూర్గుల్ పాఠశాలను బుధవారం స్థానిక ఎంఈవో బలిరాం నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రార్ధనలో ఎంఈవో పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు ప్రార్ధన సమయానికి హాజరై విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

బొగ్గుల కుంట తండాలో స్వచ్ఛభారత్

పిట్లం: మండలంలోని బొగ్గుల కుంట తండాలో బుధవారం 'హెల్పింగ్ హార్ట్స్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో సక్రాం, హర్జ, సుధాకర్, మాజీ సర్పంచ్ హెంసింగ్ తండా వాసులు, గుజ్జరిభాయి, మిరి, హిరి పాల్గొన్నారు.



తండాలో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న దృశ్యం

తపాల సిబ్బంది నిరవధిక సమ్మె



బీర్కూర్ పోస్టాఫీసు ఎదుట సమ్మె చేస్తున్న డాక్ సేవకులు



జుక్కల్‌లో..

బీర్కూర్: కేంద్రప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీర్కూర్, నసురుల్లాబాద్ డాక్ సేవక్ సిబ్బంది బీర్కూర్ మండల కేంద్రంలోని పోస్టాఫీసు ఎదుట నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబీబీడీఈఎస్ సూచించిన సవరణలతో జీడీఎస్ పే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. 8 గంటల పని కల్పించి, సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని అన్నారు. టార్గెట్‌ల పేరుతో బీడీఎస్‌లను బలవంతం చేయడం , వేధించడం ఆపివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన డాక్‌సేవక్ సిబ్బంది పాల్గొన్నారు.

జుక్కల్‌లో..

జుక్కల్: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జుక్కల్ మండల తపాలా కార్యాలయం సిబ్బంది నిరవధిక సమ్మెను చేపట్టారు. పనులు బహిష్కరించి కార్యాలయం ఎదుట కూర్చోని తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐజీడీఎస్ సూచించిన సవరణలతో జీడీఎస్ పే కమిటీ రిపోర్ట్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఏటీ ఢిల్లీ, మద్రాస్ బెంచ్‌ల తీర్పులకు అనుగుణంగా జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు ఈ సమ్మెలో శ్రీనివాస్, రాజేందర్, సమీద్, వీరేందర్, భీంరావు, విశ్వనాథ్, రవి నారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో..

పిట్లం: మండల గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది బుధవారం పోస్టల్ కార్యాలయం ఎదుట వారి సమస్య లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్ సేవక్ సంఘం మండల అధ్యక్షుడు సుధాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పోస్టల్ సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం కనీస వేతనాన్ని పెంచాలని, ప్రతీ సభ్యుడికి హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమ్మెలో డాక్ సేవక్ సంఘ మండల కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'రేషన్‌కార్డు లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలి'

మద్నూర్: రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో ఫీడింగ్ చేయించాలని తహసీల్దార్ ధన్‌వాల్ సూచించారు. మంగళవారం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. తమ పరిధిలో ఉన్న రేషన్ లబ్ధిదారుల సెల్‌ఫోన్ నంబర్లు, కులం, కుటుంబ యజమాని పేరును ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని ఈ సందర్భంగా ఆయన డీలర్లుకు సూచించారు. కలెక్టర్ ఆదేశానుసారం డీలర్లు తమ పరిధిలో రేషన్ కార్డుదారుల ఇవిరాలు నమోదు చేయించనట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటర్వ్యూ

ప్రజా సమస్యలపై దృష్టి



జీవన్, జీపీ కార్యదర్శి, బిచ్కుంద

ఆంధ్రజ్యోతి: రోడ్లపై గుంతలు ఏర్పడి వర్షపునీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మీ సమాధానం?

కార్యదర్శి: రోడ్లపై ఏర్పడిన గుంతలలో మొరం వేసి మరమ్మతులు చేపడుతాం.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి ఏ విధంగా కృషి చేస్తున్నారు?

కార్యదర్శి: గ్రామంలో ప్రజల కనీస అవసరాలు సమస్యలను 14వ ఫైనాన్స్ నిధులతో తీర్చడానికి కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: బిచ్కుంద పట్టణానికి పుల్కల్ మంజీరా ఎందుకు సరఫరా కావడం లేదు?

కార్యదర్శి: పుల్కల్ మంజీరా పైపులైన్ లీకేజీలు. బావిమోటార్లు తరుచు చెడిపోవడం వల్ల బిచ్కుందకు తాగునీటి సరఫరా కావడం లేదు.

ఆంధ్రజ్యోతి: 13, 14వార్డులలలో చాలా కాలంగా మురికి కాల్వలు లేక ప్రజలు అవస్థలు పడతున్నారు.? దీనిపై మీ సమాధానం?

కార్యదర్శి: 13, 14వ వార్డులలో గత సంవత్సరం 14వ ఆర్థికసంఘం నిధులతో పలు వీధుల్లో మురికి కాల్వలు నిర్మించాం. ఇప్పుడు వచ్చిన నిధులతో మిగతా వీధుల్లో డ్రైనేజీలను నిర్మిస్తాం.

లెన్స్ స్టోరీ

ప్రమాదకరంగా గుంత



మండలం మిషన్ కల్లాలి నుంచి గుండె కల్లూర్ గ్రామానికి వెళ్లే దారిలో బీరప్ప గుడి వద్ద కల్వాట్ పైపు పగిలి పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఆ గుంతలో పడి గాయాల పాలవుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- బిచ్కుంద

శిథిలావస్థకు చేరిన చిన్నదడ్గి బ్రిడ్జి

- గుంతలమయంగా వంతెన
- ప్రమాదపు అంచున వాహనదారుల రాకపోకలు
- పట్టించుకోని అధికారులు

బిచ్కుంద : మండలంలోని చిన్న దడ్గి గ్రామ సమీపంలో 1983 సంవత్సరంలో నిర్మించిన బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను తప్పిస్తూ వాహనదారులు ప్రమాదకరపు ప్రయాణల రాకపోకలు, భయం గుప్పిట్లో చేయాల్సిన పరిస్థితి నెలకోంది. వాహనాలు ఏ మాత్రం అదుపు తప్పిన బ్రిడ్జిపై నది వాగులో పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఇదీలా ఉండగా ఇదే దారిలో రోడ్డుకు నాలుగు అడుగులు లోతున నున్న పాయ వాగు ప్రవహించే లో లేవల్ బ్రిడ్జి కూడా పూర్తి శిథిలావస్థకు చేరింది. ఇటీవల కురిసిన భారీ వర్షానికి నున్న పాయ బ్రిడ్జిపై నుండి వారం పది రోజుల వరకు వరద నీరు ప్రవహంచి రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది.



రోడ్డుకు నాలుగు అడుగుల లోతులో ఉన్న పాయ బ్రిడ్జి ఇదే..



చిన్నదడ్గి బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలు ఇలా..

చిన్న దడ్గి , పెద్ద దడ్గి , మాన్యపూర్, సీతారంపల్లి, ఎల్లారం, రాంపూర్, శాంతపూర్ గ్రామాల ప్రజలు బిచ్కుందకు, జుక్కల్ చౌరస్తా మీదుగా ఇరవై కిలో మీటర్ల చుట్టూ తిరిగి అవస్థలు పడ్డారు. బాన్సువాడ బిచ్కుంద రోడ్డులో ఏమ్మైన రాకపోకలకు అంతరాయం ఏర్పడితే బిచ్కుందకు చేరుకోవడానికి బండారెంజల్ ఎల్లారం, పెద్ద దడ్గి, చిన్న దడ్గి మీదుగానే ఆర్టీసీ బస్సులు , ఇతర వాహనాలు రావడానికి ప్రధాన మార్గమైన ధారిలో శిథిలావస్థలో చేరిన రెండు బ్రిడ్జిల నిర్మాణం చేయడం అత్యవసరంగా ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం దృష్టి సాగించికపోవడంపై పలు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దడ్గి గ్రామం వద్ద గల రెండు బ్రిడ్జిల స్థానంలో నూతన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఉద్యోగులందరికీ భద్రత కల్పించాలి

- టీవీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

నిజాంసాగర్: రాష్ట్రంలోని వైద్య విధాన పరిషత్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ నీటిపారుదల అతిథిగృహంలో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగరావు టీవీవీపీ ఔట్‌సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీయోద్దిన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మహిళా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనంతో పాటు మెటర్నరీ సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న టీవీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

ఉభయ జిల్లాల కార్యవర్గాలు ఏర్పాటు..

తెలంగాణ వైద్యవిధాన పరిషత్ నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్షులుగా గోడల రాములు, ఉపాధ్యక్షులుగా నవీన్, శిల్పమయూరి, జనరల్‌సెక్రెటరీగా దత్తాత్రి, జాయింట్ సెక్రెటరీగా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. కోశాధి కారిగా ఇఫ్తేకార్ అహ్మద్, ఈసీ సభ్యులుగా నవీన్‌కుమార్, కరుణ, ఆసియాసుల్తానా, అరుణ, అనురాధ, ఫాతిమా, లక్ష్మీలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి'

పిట్లం: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యంతో పంపిణి చేస్తుందని ఏజెన్సీ నిర్వాహకులు ప్రతీ రోజు మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని పిట్లం మండల వైస్ ఎంపీపీ నర్సాగౌడ్ అన్నారు. బుధవారం ఆయన పిట్లం మండల కేంద్రంలోని ఉర్దు మీడియం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

పిట్లంలో టీటీఎఫ్ సభ్యత్వ నమోదు

పిట్లం: మండలంలో బుధవారం రాంపూర్ పాఠశాలలో టీచర్స్ ఫెడరేషన్ సంఘం సభ్యుల సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీఎఫ్ సంఘం అధ్యక్షుడు విఠల్ మాట్లాడుత టీటీఎఫ్ సంఘ బలోపేతానికి ప్రతీ సభ్యుడు కృషి చేయాలని ఆయన కోరారు.

రుబేలా టీకాలపై విద్యార్థుల అవగాహన ర్యాలీ

పిట్లం: మండల కేంద్రంలో బుధవారం పిట్లం ఆరోగ్య శాఖ అధికారులు రుబేలా, తట్టు నివారణ టీకాలపై విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. మండలంలో 9నెలల చిన్నారుల నుంచి 15 సంవత్సరాల యువకుడి వరకు ఈ టీకాలను తప్పనిసరిగా వేయించాలని ఆరోగ్య శాఖ వైద్యాధికారి శివకుమార్, నరేంధర్‌లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సూపర్‌వైజర్ మాణిక్యమ్మ, సాయమ్మ, హెచ్‌ఈవో ఏక్‌నాథం, ఉపాధ్యాయులు గణేశ్‌రావు, ఎంపీటీసీ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్: మండల కేంద్రంలో మీజిల్స్, రుబేలా వ్యాధి నిర్మూలనకు బుధవారం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వీధుల గుండా తిరుగుతు ఎమ్మాఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలు వేసుకునే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

దోస్‌పల్లిలో..

జుక్కల్: మండలంలోని దోస్‌పల్లి, బంగారు పల్లి గ్రామాలలో బుధవారం పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వారికి ఎమ్మాఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించేందుకే ఈ ర్యాలీ నిర్వహించామని బస్వాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రమణ సురేష్ పేర్కొన్నారు.



పిట్లంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌ల్లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపీచంద్ బి) వీరేన్ రస్కిన్హా
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహూరు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవిందర్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC' కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)




ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభాసేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ఎస్ మిత్ర బి) ఐఎన్ఎస్ మౌర్య
సి) ఐఎన్ఎస్ శౌర్య డి) ఐఎన్ఎస్ సుచిత్ర

26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌ఫౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టైనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్‌షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్‌సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న ‘హర్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
1) సి	7) బి	14) డి	22) ఎ	30) సి	38) డి
2) బి	8) డి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
3) ఎ	9) సి	16) బి	24) సి	32) సి	40) ఎ
4) డి	10) డి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
5) ఎ	11) ఎ	18) డి	26) బి	34) బి	42) సి
6) బి	12) బి	19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్/ ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applica tions) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బోర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) విలియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సాం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదింపు చేసే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జనపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్హింద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) రుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గ్
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో ఎస్ 3 & ఎస్ 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఎఎఫ్)- **సూపరింటెండెంట్, స్టోర్ కీపర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటైన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్(రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్/ ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ ఇన్‌స్పెక్టర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్/ డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఎఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

చేప పిల్లలు వదిలేందుకు..

రంగం సిద్ధం

● జిల్లాలో 186 చెరువుల ఎంపిక

ఆంధ్రజ్యోతి, కామారెడ్డి: గ్రామీణస్థాయిలో ఉంటున్న కులవృత్తులను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కులవృత్తులను ప్రోత్సహించేందుకు చేపపిల్లలు, గొర్రెల పెంపకం లాంటి పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసి చెరువుల్లో వదిలి మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చేపల పెంపకాన్ని చేపట్టింది. అందులో భాగంగానే జిల్లాలో ఈ ఏడాది కూడా ఉచితంగా చేపలను పంపిణీ చేసి మత్స్యకారులను ప్రోత్సహించేందుకు జిల్లామత్స్యశాఖ చర్యలు చేపట్టింది. ఈ సంవత్సరం 1.77 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వదిలేందుకు రంగం సిద్ధం చేసింది. ఇందుకు జిల్లాలో 186 చెరువులను ఎంపిక చేశారు. త్వరలోనే ఎంపిక చేసిన చెరువుల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు చేపపిల్లలను వదలనున్నారు.

● **చేప పిల్లల పంపిణీకి ఏర్పాట్లు..**

జిల్లాలో చేప పిల్లల పంపిణీకి మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువుల్లో, కుంటల్లోకి, ప్రాజెక్టులోకి వరద నీరు చేరితే అందులో చేప పిల్లలను వదలాలని శాఖ అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే జిల్లాలో అడపాదడపగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లోకి వరద నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో చేప పిల్లలను పంపిణీ చేయాలని శాఖ అధికారులు ఆలోచిస్తున్నారు. ఇప్పటికే 186 చెరువులను ఎంపిక చేసి ఇందులో చేప పిల్లలను వదలాలని అధికారులు నిర్ణయించారు.

● **1.77 కోట్ల చేప పిల్లల పంపిణీ..**

మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు ఇప్పించేందుకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తుంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కామారెడ్డి జిల్లాలో 1.77 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. గత ఏడాది 141 చెరువుల్లో రూ.88.86లక్ష ల విలువ చేసే 98.74లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సారి భారీగా వర్షాలు కురుస్తాయని మత్స్యశాఖ అధికారులు అంచనా వేస్తున్నప్పటికి దానికి అనుగుణంగా పెద్ద ఎత్తున చేపపిల్లలను పెంచడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో మత్స్య సహకార సంఘాల ఆధీనంలో 185 చెరువులు ఉన్నాయి. ఈ 185 చెరువులతో పాటు పంచాయతీ ఆధీనంలో 250 చెరువుల్లోను చేప పిల్లలను వేయనున్నారు. వీటితో పాటు జిల్లాలో భారీ జలాశయమైన నిజాంసాగర్ ప్రాజెక్టులో సైతం గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా చేప పిల్లలను వదలనున్నారు.

● **రెండు రకాల చేప పిల్లల కొనుగోలు..**

జిల్లాలోని చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ చేప పిల్లలను కొనుగోలు చేస్తోంది. జిల్లాలో 2 రకాల చేప పిల్లలను అధికారులు కొనుగోలు చేసి చెరువులు, ప్రాజెక్టుల్లో వదలనున్నారు. 35 నుంచి 40మి.మీల పొడవు ఉన్న చేప పిల్లలు, 80 నుంచి 100 మి.మీల పొడవు ఉన్న చేప పిల్లలను కొనుగోలు చేస్తున్నారు.

● **ఈ సారైనా లక్ష్యం నెరవేరేనా ?**

గత ఏడాది కోటీ 30లక్షల చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నా వర్షాలు సకాలంలో కురువక 98లక్షలు మాత్రమే వదిలారు. ఎండలు సైతం తీవ్రంగా ఉండడంతో వేడిమికి చెరువుల్లో వేసిన చేపలు సైతం మృత్యువాత పడ్డాయి. కాగా ఈసారి 1.77కోట్ల చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నా ఏస్థాయిలో నెరవేరుతుందో చూడాలి. కామారెడ్డి జిల్లాలో 162 మత్స్యశాఖ సహకార సంఘాలు ఉండగా అందులో 11,371 మంది మత్స్య కారులు సభ్యులుగా ఉన్నారు. వారి ఉపాధి అవకాశాలు పెంచడానికై ప్రభుత్వం చేపపిల్లలపంపిణీ కార్యక్రమం చేపట్టింది. కానీ గత ఏడాది అనుకున్న లక్ష్యం నెరవేరకపోవడంతో వీరికి సరైన ఉపాధి లభించలేదు.

ఆన్‌లైన్ షాపింగ్‌లో..
మోసపోయిన బీర్కూర్ వాసి


బాక్సులో వచ్చిన రాయి, ఇనుపచువ్వ

బీర్కూర్ : బీర్కూర్ మండలం బరంగెడ్గి గ్రామానికి చెందిన అశోక్ ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసి మోసపోయాడు. బీర్కూర్‌లో హోటల్ నడుపుతు జీవనం సాగిస్తున్న అశోక్ 5 రోజుల క్రితం ఆన్‌లైన్(ఫ్లిప్‌కార్ట్)లో రిస్ట్‌వాచ్‌ను బుక్‌చేసి, రూ.700 చెల్లించాడు. కాగా బుధవారం అతడికి ఫ్లిప్‌కార్ట్ ద్వారా డోర్‌డెలివరీ గా ఒక బాక్సు వచ్చింది. తాను బుక్ చేసుకున్న వాచ్ వచ్చిందని సంబరపడుతూ బాక్స్‌ను ఓపెన్ చేశాడు. అందులో చిన్నపాటి రాయి, ఒక ఇనుపచువ్వ ఉండడంతో ఆందోళన చెందాడు. సంబంధిత ఫ్లిప్ కార్ట్ నెంబర్లకు ఫోన్ చేయగా వారు స్పందించ లేదని అతడు తెలిపాడు. దీంతో అశోక్ విలేకర్లను సంప్రదించి తనకు జరిగిన మోసాన్ని వివరించాడు. ఆన్‌లైన్‌లో డోర్ డెలవరీ జరుగుతుందని భావించి వాచ్‌ను బుక్ చేసుకున్నానని, తీరా పోస్టులో వచ్చిన బాక్సును తెరిచి చూస్తె రాయి, చిన్నపాటి ఇనుప చువ్వ అందులో పెట్టి పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం

● రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి


అంకోల్‌లో గొర్రెలను పంపిణీ చేస్తున్న మంత్రి పోచారం

బీర్కూర్ : దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయరంగంలో అగ్రగామిగా నిలపడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నసురుల్లాబాద్ మండలంలోని సంగెం, అంకోల్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. సంగెంలో 25 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సంగెంలో 12 యూనిట్లు, అంకోల్ గ్రామంలో 54 యూనిట్ల గొర్రెలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. సంగెంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పోచారం మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా తీర్చిదిద్దేందుకు ఎన్నో ప్రణాళికలు రూపొందించారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దపెద్ద సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని అవి పూర్తయితే రాష్ట్ర రైతుల కష్టాలు దూరమై లాభాలబాట పడతారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ పై ప్రత్యేక దృష్టిని సారించామన్నారు. రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. వచ్చే యాసంగి నుంచి వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్‌ను అందించేందుకోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. సింగూరు జలాలను ఎప్పుడు , ఏ సమయంలో వదలాలో తమకు తెలుసు అని ఎవరితో చెప్పించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. పంటలు ఎండకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైన సమయంలో సింగూరు జలాలను ముఖ్యమంత్రి విడుదల చేయిస్తారని ఆయన చెప్పుకొచ్చారు. ఇండ్లు లేని పేదలందరికి పక్కా ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకోసం ముఖ్యమంత్రి డబుల్‌బెడ్‌రూం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఇండ్లు లేని పెదలు ఎవ్వరు కూడా అధైర్యపడవద్దని, ప్రతీ ఒక్కరికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. గొల్ల, కుర్మలకు చేయూతనందించేందు కోసం ప్రభుత్వం గొర్రెలను అందజేస్తుందని, దీనిని గొల్ల,కుర్మలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని శ్రీకారం చుట్టిందని ఈ మేరకు పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. త్వరలో ప్రతి ఒక్కరు స్వచ్ఛమైన మినరల్ వాటర్‌ను త్రాగవచ్చన్నారు. ఇందుకోసం ప్రభుత్వం 40వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చి రైతుల కష్టాలను పూర్తిగా తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల మీనా, జెడ్పీటీసీ కిషన్‌నాయక్, ఏఎంసీ చైర్మెన్ పెర్క శ్రీనివాస్, దుర్కి విండో చైర్మెన్ శ్రీనివాస్‌యాదవ్, స్థానిక సర్పంచ్ కాశీరాం, ఎంపీటీసీ విఠల్, కో అప్షన్ మెంబర్ మాజిద్, తెరాస మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మత్స్యపారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, ఆర్డీవో రాజేశ్వర్, అంకోల్ ఎంపీటీసీ శ్రీనివాస్‌యాదవ్, సాయిలు యాదవ్, పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాలో తట్టు, రుబెల్లా టీకాల పంపిణీ

కామారెడ్డిటౌన్: తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమం నేటి నుంచి జిల్లాలో ప్రారంభం కానుంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నెటి నుంచి సెప్టెంబర్ 25వ తేది వరకు ఈ కార్యక్రమం ఉంటుందని డీఎంహెచ్‌వో డాక్టర్ మధుశ్రీ తెలిపారు. బుధవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడారు. జిల్లాలోని 9నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల ప్రతీ ఒక్కరు ఈ తట్టు, రూబెల్లా(ఎంఆర్) టీకాలను తప్పని సరిగా వేయించుకోవాలని తెలిపారు. జిల్లాలో 236892 మంది ఈ టీకాలను వేయడమే లక్ష్యం అన్నారు. జిల్లాలో 21 ప్లానింగ్ యూనిట్స్, 183 సబ్ సెంటర్‌లు, 1187 ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్‌లు, 632 అవుట్ రీచ్ సెషన్‌ల ద్వారా ఈ టీకాలను వేయనున్నట్లు తెలిపారు. అలాగే 269 ఏఎన్ఎంలు, 792 ఆశాలు, 64 మంది సూపర్‌వైజర్‌ల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టీకాల వేయడం పట్ల చిన్నారుల తల్లి దండ్రులు ఆపోహలకు పోవద్దన్నారు. ఇది పూర్తిగా డబ్ల్యూహెచ్‌వో, అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ టీకాలను వేస్తున్నామనారు. ఈ టీకాలు వేయడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని తెలిపారు.


నిజాంసాగర్ చౌరస్తాలో మానవహారం

● **కార్యక్రమంపై అవగాహన ర్యాలీ..**

తట్టు, రూబేల్లా టీకాల కార్యక్రమంపై అవగాహన ర్యాలీని బుధవారం జిల్లా కేంద్రంలో వైద్య ఆ రోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీని కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు ప్రతీ ఒక్కరు ఈ టీకాను వేయించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. అనంతరం నిజాంసాగర్ చౌరస్తాలో మానవ హారం నిర్వహించారు.

● **గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి..**

కామారెడ్డి: జిల్లాలో గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించాలన్నారు. పుకార్లను నమ్మవద్దన్నారు. ఎవరైన పుకార్లు చేసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కామారెడ్డిలో కుల మతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాల్లో పాల్గొంటామని వివిధ పార్టీల నాయకులు, మత పెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో ఎస్పీ శ్వేతారెడ్డి, జాయింట్ కలెక్టర్ సత్తయ్య, ఆర్డీవో శ్రీను, ఎక్సైజ్ ఈఎస్ శ్రీనివాస్, కామారెడ్డి పట్టణ ప్రముఖులు కైలాస్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా పడేసిన మొక్కలకు మోక్షం

● రాములగుట్టలో 2వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం


పడేసిన మొక్కలను తీసుకెళ్తున్న ఉపాధి కూలీలు

బీర్కూర్ : నసురుల్లాబాదు మండలం రాములగుట్ట తండా సమీపంలో సుమారు 2 వేలమొక్కలను నాటడానికి తీసుకవచ్చి నిర్లక్ష్యంగా వదిలే శారు. ఆంధ్రజ్యోతి మినీలో మంగళవారం 'అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం" శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో ఉపాధి హామీ అధికారులు స్పందించారు. వృధాగా పాడేసిన మొక్కలను నాటేందుకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఉపాధి కూలీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయించి రాముల గుట్ట పరిధిలో గోతులను తవ్వించి 2 వేల మొక్కలను నాటిస్తున్నట్లు ఉపాధి ఈసీ హమీద్ అక్మల్ తెలిపారు. ఒక్క మొక్కను కూడా నిర్లక్ష్యంగా వదిలేయబోమని ప్రతి మొక్కను నాటి దాన్ని సంరక్షిస్తామని అన్నారు. బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల పరిధిలో 6.8 0లక్షలు మొక్కలు నాటినట్లు తెలిపారు.